# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, డిసెంబర్ 12, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నన్ను చంపేందుకు కుట్ర: ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి



**ఆర్మూర్:** ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తనను చంపేందుకు కుట్ర పన్నుతున్నారని ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో అక్రమ క్వారీ తవ్వకాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, దీనిపై సీబీఐ ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్మూర్ నియోజక వర్గంలో సహజ సిద్ధమైన వనరులు కాపాడేందుకు తాను కృషిచేస్తానన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా క్వారీ నిర్వహిస్తున్న యజమానులు ప్రభుత్వానికి పన్నులు చెల్లించాలని రాకేశ్‌రెడ్డి అన్నారు. తనకు ఎవరితోనూ వ్యక్తిగత విభేదాలు లేవని పేర్కొన్నారు.



**మహాలక్ష్మి భళా..**

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఎఫెక్ట్ ఓ వైపు..: కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ఆలయానికి పోటెత్తిన మహిళా భక్తులు వీరు. కాళేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు. తిరిగి వెళ్లే సమయంలో అంతా బస్సుల కోసం ఎగబడ్డారు. బస్సులు బస్టాండ్‌లోకి కూడా రాకముందే వెళ్లి.. డ్రైవర్ వైపు ఉండే తలుపు, కిటికీల నుంచీ బస్సుల్లోకి ఎక్కారు.




**"ఆటోవాలా డీలా..**

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఎఫెక్ట్ ఇంకోవైపు..: మహిళలంతా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికే మొగ్గుచూపుతుండటంతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆటోలు ఇవి. అటు బస్సులు కిక్కిరిసిపోతుంటే.. ఇటు ఆటోల వాలాలు మాత్రం గిరాకీ లేక డీలా పడ్డారు. 'మహాలక్ష్మి' పథకం ప్రారంభానికి ముందు రోజూ రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు సంపాదించేవాళ్లమని.. ఇప్పుడు రూ.200- రూ.300 కూడా గిట్టుబాటు కావడం లేదని ఆటోవాలాలు వాపోతున్నారు.

# నేటి నుంచి రైతు బంధు విడుదల

**రైతుల ఖాతాల్లో జమచేసే విధానం గతంలో మాదిరిగానే....**

**రూ. 2 లక్షల రుణమాఫీపై కార్యాచరణ రూపొందించండి**



**ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్:** రైతుల బ్యాంకుఖాతాల్లో రైతుబంధు నిధుల జమ చేసే ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభిం చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారు లను ఆదేశిం చారు. వ్యవసాయశాఖపై సోమవారం ఆయన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాల యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగే శ్వర రావు, రాష్ట్ర పరిశ్ర మలు, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితర అధికారులు పాల్గొ న్నారు. 3 గంటల పాటు జరిగిన ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయశాఖ, సం బంధిత విభాగాల పనితీరు, రైతు సంక్షేమ కార్యక్ర మాల అమలుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలగకుండా పంట పెట్టుబడిసాయం అందించాలన్నారు. రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమచేసే విధానం గతంలో ఉన్న మాదిరిగానే కొనసాగించాలని ఆయన స్పష్టం చేశారు. 68.99 లక్షల మంది రైతులకు రైతుబంధు సాయం అందనుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల మేరకు రుణమాఫీ చేసేందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు.

**వారానికి రెండ్రోజులు**

ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజాదర్బార్‌ప్రజావాణిగా మార్పు

- 2వ పేజీలో

# కీలక అధికారుల బదిలీ!

**పాలనా యంత్రాంగంలో మార్పుచేర్పులకు కొత్త సర్కారు కసరత్తు**

**దీర్ఘకాలంగా ప్రాధాన్య పోస్టుల్లో ఉన్నవారు బదిలీ**

**సీసీఎల్ఏ, రెవెన్యూ, పురపాలక, పరిశ్రమలు, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖలకు కొత్త అధికారులు?.. చాలా కాలం నుంచి గుర్తింపు లేని పోస్టుల్లో ఉన్న వారికి సమర్థత ఆధారంగా పోస్టింగ్‌లు**

**పదవీ విరమణ చేసిన పలువురు ఐఏఎస్‌లకు ఉద్వాసన తప్పదనే అంచనాలు**

**హైదరాబాద్:** రాష్ట్ర పాలనా యంత్రాంగంలో భారీస్థాయిలో మార్పులు చేపట్టేందుకు కొత్త సర్కారు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. ప్రత్యేక ప్రధాన కార్యదర్శుల నుంచి జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ల వరకు అఖిల భారత సర్వీ సు అధికారుల బదిలీల కోసం కసరత్తు జరుగుతున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. ముఖ్యమంత్రి, మంత్రులు బాధ్యతలు స్వీకరించిన వెంటనే సమీక్షా సమావేశాలు నిర్వహించడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని పేర్కొంటున్నాయి. ప్రాథమికంగా సమీక్షించి, ఆయా శాఖల్లో ఏం జరుగుతోందన్న అంశాలను అవగాహన చేసుకున్నాక.. ప్రక్షాళన మొదలుపెట్టనున్నట్టు వివరిస్తున్నాయి.

**కొందరు అధికారులపై ఫోకస్:** కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పలువురు అధికారులు బీఆర్ఎస్ సర్కారుకు తొత్తులుగా పనిచేస్తున్నారంటూ విమర్శలు గుప్పించింది. హైదరాబాద్ పరిసర ప్రాంత జిల్లాల కలెక్టర్ల పనితీరుపై ఆరోపణలు చేసింది. ఈ నేపథ్యంలో.. ప్రస్తుతం రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న నవీన్ మిట్టల్, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్, ఐటీ-పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, సింగరేణి సీఎండీ శ్రీధర్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, నీటి పారుదల శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్‌లకు స్థానభ్రంశం తప్పదన్న అభిప్రాయం ప్రభుత్వ వర్గాల్లో వినిపిస్తోంది. నవీన్ మిట్టల్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శితోపాటు సీసీఎల్ఏగా కూడా కొనసాగుతున్నారు. ఆయన స్థానంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లేదా శశాంక్ గోయల్‌ను నియమించే అవకాశాలు ఉన్నట్టు ప్రచారం

- మిగతా 2వ పేజీలో



## టీఎస్‌పీఎస్సీ చైర్మన్... జనార్దన్‌రెడ్డి రాజీనామా

**అంతకు ముందు సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ**

**ఆ తర్వాత కొద్దిసేపటికే రాజీనామా.. ఆమోదించిన గవర్నర్**

**ప్రశ్నపత్రాల లీకేజీలతో దెబ్బతిన్న కమిషన్ పరపతి**

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మన్ బి.జనార్ధన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం సాయంత్రం గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌కు రాజీనామా పత్రం సమర్పించారు. ఆయన రాజీనామాను ఆమోదించిన గవర్నర్ తదుపరి చర్యలు తీసుకోవాలని సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు. రాజీనామాకు ముందు సీఎం రేవంత్‌రెడ్డిని జనార్ధన్‌రెడ్డి కలిశారు. కమిషన్‌కు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలిసింది. ఈ భేటీ ముగిసిన వెంటనే జనార్ధన్‌రెడ్డి రాజీనామా చేయడం గమనార్హం.

**దిగజారిన ప్రతిష్ట:** ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ నియామకాల విషయంలో టీఎస్‌పీఎస్సీ జాతీయ స్థాయిలో ఘనత సాధించింది. పలు రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచింది. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తుల స్వీకరణ, పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన తదితర ప్రక్రియలన్నీ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి చేస్తూ విజయవంతంగా దూసుకెళ్లింది. 2021 మే 21వ తేదీన టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బాధ్యతలు జనార్ధన్‌రెడ్డి స్వీకరించారు. ఆ తర్వాత నూతన జోనల్ విధానం అమలు నేపథ్యంలో ఉద్యోగ ప్రకటనల జారీలో జాప్యం జరిగింది. అయితే గతేడాది ఏప్రిల్ నుంచి క్రమంగా ఆ ప్రక్రియ ఊపందుకుంది. అత్యంత ఎక్కువ సంఖ్యలో 503 ఉద్యోగాలతో గ్రూప్-1 నియామకాల ప్రకటన

- మిగతా 2వ పేజీలో





## కేసీఆర్‌ను పరామర్శించిన బాబు, భట్టి, చిరంజీవి

**కేసీఆర్ త్వరగా కోలుకోవాలని గవర్నర్ తమిళిసై ఆకాంక్ష**

**హైదరాబాద్:** నగరంలోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పలువురు ప్రముఖులు కలిసి పరామర్శించారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు ఆస్పత్రికి వచ్చి కేసీఆర్‌ను, ఆయన కుటుంబసభ్యులను కలిసి వెళ్లారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు హాస్పిటల్‌కు వచ్చి

- మిగతా 2వ పేజీలో

## డ్రగ్స్ అంటేనే వణుకు పుట్టాలి

**మాదక ద్రవ్యాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం**

**డ్రగ్స్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలి: సీఎం రేవంత్‌రెడ్డి**

**సినీతారల డ్రగ్స్ కేసు వివరాలపై ప్రత్యేకంగా ఆరా**

**రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు పూర్తిస్థాయి డైరెక్టర్‌ను నియమిస్తామని వెల్లడి**



**హైదరాబాద్:** రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ అంశంపై కొత్త ప్రభుత్వం ఫోకస్ చేసింది. రాష్ట్రంలో మాదక ద్రవ్యాలను ఉపయోగించాలంటే భయపడే పరిస్థితి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ రవాణా, వినియోగాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని.. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ అంశంపై సోమవారం సచివాలయంలో రేవంత్ సమీక్షించారు. ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,

- 2వ పేజీలో



## కొత్త సర్కార్‌కు సహకరించాలని రేవంత్ కోరారు

**ప్రజాభిమానం చూరగొనేలా పనిచేయాలని చెప్పా**

**సీఎం తనను కలవడంపై జానారెడ్డి**

**హైదరాబాద్:** కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వానికి తనవంతు సహకారం అందిస్తానని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ సోమవారం జానారెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సు మారు గంటసేపు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. అనంతరం జానారెడ్డి మీడియాతో మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల హామీలను నెరవేర్చాలని, ప్రజాభిమానం చూరగొనేలా పనిచేయాలని సీఎం రేవంత్‌కు చెప్పానన్నారు. ప్రభుత్వంలో తన పాత్ర ఏమీ ఉండదని, సలహాలు, సూచనలు కావాలంటే ఇస్తానని స్పష్టం చేశారు. తన కుమారుడు, ఎమ్మెల్యే జయవీర్‌కు పదవి ఇవ్వా లని అడగలేదని, ప్రస్తుతం అతడు జూనియర్ అని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఆస్పత్రిలో ఉండటం బాధాకరమని, కలిసేందుకు వెళ్లినా ఆయన నిద్రలో ఉండటంతో సాధ్యంకాలేదని తెలిపారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని, ఆయన సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ దేశిస్తే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే విషయం ఆలోచిస్తానని జానారెడ్డి తెలిపారు.

# కీలక అధికారుల బదిలీ!

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోంది. ఇక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని తక్షణమే మార్చే ఉద్దేశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆమెను మార్చే పక్షంలో రామకృష్ణారావుకు సీఎస్ బాధ్యతలు అప్పగించవచ్చని అంటున్నారు.

**రిటైరైనా కొనసాగుతున్నవారికి ఉద్వాసన:** పదవీ విరమణ చేసిన దేవాదాయ, పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌ను గత ప్రభుత్వం అదే పోస్టులో కొనసాగిస్తూ వచ్చింది. ఇప్పుడు ఆయనకు ఉద్వాసన పలికే అవకాశం ఉందని అంటున్నారు. మైనారిటీ సంక్షేమశాఖ కార్యదర్శిగా ఉన్న రిటైర్డ్ అధికారి సయ్యద్ ఒమర్ జలీల్, పశుసంవర్ధకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా తిరిగి నియమితులైన అదర్‌సిన్హా, కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా తిరిగి నియమితులైన రాణి కుముదిని తదితరులనూ తప్పించనున్నట్టు చెప్తున్నారు.

**అప్రాధాన్య పోస్టుల్లో ఉన్న కీలక అధికారులకు..:** గత సర్కారు అప్రాధాన్య పోస్టుల్లో కొనసాగించిన సీనియర్ ఐఏఎస్ అధికారుల జాబితాలో.. బుర్రా వెంకటేశ్వర్లు (వెనుకబడిన తరగతుల శాఖ కార్యదర్శి), అనితా రామచంద్రన్ (టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి), విజయేంద్ర (ప్రత్యేక కార్యదర్శి ఆర్‌అండ్‌బీ), రాహుల్ బొజ్జా (విపత్తుల నిర్వహణ కార్యదర్శి) తదితరులు ఉన్నారు. వీరికి ప్రాధాన్య పోస్టులు లభించే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. మరోవైపు గత ప్రభుత్వంలో ఓ వెలుగు వెలిగిన ఉన్నతాధికారులు కేంద్ర సర్వీసులకు వెళ్లడానికి అప్పుడే ప్రయత్నాలు మొదలెట్టినట్టు ప్రచారం జరుగుతోంది.

**కలెక్టర్లకూ స్థాన చలనం:** కలెక్టర్లలో సంగారెడ్డి కలెక్టర్ శరత్, భూపాలపల్లి కలెక్టర్ భవ్యేశ్ మిశ్రా, రాజీవ్‌గాంధీ హన్మంతుతోపాటు పలువురు అధికారులకు స్థానభ్రంశం తప్పదని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. గతంలో రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా చేసి.. పీఎంవోకు డిప్యూటేషన్‌పై వెళ్లిన కాట ఆమ్రపాలి తిరిగి రాష్ట్ర సర్వీసులకు వచ్చారు. ఆమె పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇక ఢిల్లీలోని తెలంగాణ భవన్ ఓఎస్డీగా ఉన్న సంజయ్ జాజు తిరిగి హైదరాబాద్‌కు వచ్చే అవకాశం ఉంది. వీరు కాకుండా మరో అరడజను మంది వరకు అధికారులు కేంద్ర ప్రభుత్వ సర్వీసులో ఉన్నారు. వారు ఐదేళ్లపాటు కేంద్ర సర్వీసుల్లో డెప్యుటేషన్ పూర్తి చేసుకున్నాకే రాష్ట్ర సర్వీసుకు వస్తారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కోరితే రిలీవ్ చేసే అవకాశం ఉంటుంది.

# టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసి రికార్డు సృష్టించింది. ఆ తర్వాత వరుసగా దాదాపు 30 వేల ఉద్యోగాలకు నెలల వ్యవధిలోనే ప్రకటలు జారీ చేస్తూ వచ్చింది. పెద్ద సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి పూనుకోవడంతో ఇంటిదొంగలు తయారయ్యారు. గ్రూప్-1 సహా పలు ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంతో టీఎస్‌పీఎస్సీ పరపతి ఒక్కసారిగా దిగజారింది. పోలీసుల కేసులు, పలువురు ఉద్యోగులు జైలుపాలు కావడం, అప్పటికే నిర్వహించిన పరీక్షల రద్దు తదితరాలన్నీ కమిషన్ స్థాయిని పూర్తిగా దిగజార్చాయి. ఈ నేపథ్యంలోనే చైర్మన్‌ను, సభ్యులను మార్చాలంటూ నిరుద్యోగులు ఒత్తిడి తెచ్చారు. క్రమంగా పరిస్థితులు కాస్త సద్దుమణగడం, పరీక్షల పునర్ నిర్వహణ తేదీలు ప్రకటించడంతో నిరుద్యోగులు సన్నద్ధతపై దృష్టి పెట్టారు. జనార్ధన్‌రెడ్డి వెటర్నరీ సైన్స్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1990లో గ్రూప్-1 అధికారిగా నియమితులయ్యారు. 1996లో కన్ఫర్డ్ ఐఏఎస్‌గా పదోన్నతి పొందారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలన, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ, వ్యవసాయ శాఖల్లో కీలక హోదాల్లో పనిచేశారు. వాటర్ బోర్డు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ కమిషనర్‌గా సేవలందించారు. అత్యంత నిజాయితీ గల అధికారిగా పేరుంది. ఈ నేపథ్యంలోనే గత ప్రభుత్వం ఆయన్ను టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా నియమించింది. ప్రస్తుతం ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఆయన రాజీనామా చేశారని అంటున్నారు. టీఎస్‌పీఎస్సీ బోర్డులో ప్రస్తుతం ఐదురుగు సభ్యులున్నారు. వారు కూడా ఒకట్రెండు రోజుల్లో రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

# కొత్త రకం పంటలను పరిచయం చేయాలి

### వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించండి

### అధికారులకు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం

**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా కొత్తరకం పంటలను రైతులకు పరిచయం చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి, ఆ పంటలను పండించేవిధంగా వాళ్లను మానసికంగా సంసిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు సోమవారం ఆయన వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత సచివాలయంలోని ఆ శాఖ కార్యదర్శి చాంబర్‌లో అధికారులతో సమావేశమయ్యారు.

**సీఎం ముందుచూపునకు ఇదే నిదర్శనం:** తుమ్మల మాట్లాడుతూ, 'నా వృత్తి వ్యవసాయం. నేనున్న వృత్తికి సంబంధిన శాఖనే నాకు కేటాయించడం సీఎం ముందు చూపునకు నిదర్శనం. వ్యవసాయానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించడం వల్లే ఆయన నాకు ఈ శాఖను కేటాయించారు"అని పేర్కొన్నారు. రైతు బాగు పడితే మిగిలిన అన్ని రంగాలు బాగు పడతాయన్నారు. అన్ని రకాల పంటలకు తెలంగాణ నేల అనుకూలంగా ఉంటుందనీ, బహుశా దేశంలోని ఏ రాష్ట్రానికీ ఈ ప్రత్యేకత లేదని చెప్పారు. సీజన్ల వారీగా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకొని, అందుకు తగ్గట్టుగా రైతులను వ్యవసాయానికి సమాయత్తం చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అధిక పంట దిగుబడిని సాధించడమే కాకుండా, ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం విశేషంగా కృషి చేయాలని స్పష్టం చేశారు. మామిడి, జామ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి ఆ పంటల సాగుకు సాయపడాలన్నారు. పామాయిల్ పంట సాగును పెంచాలనీ, అందులో అంతర పంటగా పుచ్చకాయలు పండించే విధంగా ప్రోత్సహించాలని మంత్రి తుమ్మల సూచించారు.

# కాళేశ్వరంపై విచారణకు ఆదేశిస్తాం

### నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

### బ్యారేజీలు డిజైన్‌చేసిన, నిర్మించిన వారిని బాధ్యులుగా చేస్తాం

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణంలో లోపాలపై రాష్ట్ర మంత్రివర్గం ఆదేశాల మేరకు విచారణకు ఆదేశిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగడంతో పాటు అన్నారం బ్యారేజీలో బుంగలు ఏర్పడిన నేపథ్యంలో.. వాటిని డిజైన్ చేసిన, నిర్మించిన వారిని బాధ్యులుగా చేసి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలపై సవివరంగా లిఖితపూర్వక వివరణ సమర్పించాల్సిందిగా నీటిపారుదల శాఖను ఆదేశించినట్టు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల మంత్రిగా నియమితులైన తర్వాత తొలిసారిగా సోమవారం జలసౌధకు వచ్చిన మంత్రి.. శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల పురోగతిపై ఈఎన్‌సీ సి.మురళీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ ఇచ్చారు. సమీక్ష అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు.

**ప్రతి ప్రాజెక్టుపై సమగ్ర నివేదికకు ఆదేశం:** నీటిపారుదల శాఖలో భారీ అవినీతి జరిగిందని, ప్రాజెక్టుల నిర్మాణంలో గోప్యత పాటిస్తున్నారని, రహస్య జీవోలు ఇచ్చారంటూ అనేక ఆరోపణలున్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఇకపై శాఖ పనితీరు పారదర్శకంగా ఉండాలని, సమర్థతను పెంచుకోవాలని అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ వ్యయం, ప్రతిపాదిత ఆయకట్టు వంటి అంశాలపై సరైన అధ్యయనాలు లేకుండానే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఎత్తిపోతలకు రూ.లక్ష కోట్లను ఖర్చు చేసినా, ఆయకట్టుకు నామమాత్రంగానే సాగునీరు లభిస్తోందన్నారు.

# కేసీఆర్‌ను పరామర్శించిన బాబు, భట్టి, చిరంజీవి

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను కలిసి సర్జరీ గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఆయన మాజీ మంత్రి కేటీఆర్, ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్‌తో మాట్లాడాలనిపించి వచ్చినట్లు చెప్పారు. కోలుకోవడానికి ఆరువారాల సమయం పడుతుందని వైద్యులు చెప్పారని బాబు తెలిపారు. కేసీఆర్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. చికిత్స పొందుతున్న కేసీఆర్‌ను కలిసి మాట్లాడిన భట్టి వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. సర్జరీ విజయవంతమైందని వైద్యులు చెప్పినట్లు భట్టి వెల్లడించారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు కేసీఆర్‌ను పరామర్శించిన వారిలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

**కేసీఆర్‌ను పరామర్శించిన చిరంజీవి:** కేసీఆర్‌ను సినీనటుడు చిరంజీవి పరామర్శించారు. ఆయనను మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత స్వయంగా కేసీఆర్ దగ్గరికి తీసుకెళ్లారు. కేసీఆర్‌తో కరచాలనం చేసిన చిరంజీవి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సినీనటుడు ప్రకాశ్‌రాజ్ ఆస్పత్రికి వెళ్లి



కేసీఆర్‌ను కలిశారు. అనంతరం కేటీఆర్‌ను కలిసి కేసీఆర్ ఆరోగ్యపరిస్థితి గురించి ఆరాతీశారు.

**పరామర్శల వెల్లువ:** శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి తలసాని, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఎంపీలు రంజిత్‌రెడ్డి, మాలోత్ కవిత, మాజీమంత్రులు గంగుల కమలాకర్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, బీఆర్ఎస్ నేత చల్మడ లక్ష్మీనరసింహారావు తదితరులు కూడా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని కుటుంబసభ్యులను పరామర్శించారు. సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీమంత్రి



కె.జానారెడ్డి యశోద ఆస్పత్రికి వెళ్లినప్పటికీ, కేసీఆర్ నిద్రలో ఉండటంతో కుటుంబసభ్యులను మాత్రమే కలిసివచ్చారు.

### కేటీఆర్‌కు ఫోన్ చేసిన గవర్నర్ తమిళిసై

కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ మాజీ మంత్రి కేటీ రామారావుకు ఫోన్ చేసి ఆరా తీశారు. కేసీఆర్‌కు జరిగిన ప్రమాదం, శస్త్ర చికిత్స అనంతరం కోలు కుంటున్న తీరు గురించి కేటీఆర్‌ను వివరాలు అడిగి తెలుసు కున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఈ నెల 9న ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారోత్సవానికి రాజ్‌భవన్‌లో హాజరైన హరీశ్‌రావును కూడా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని ఆమె అడిగి తెలుసుకున్నారు.



# వారానికి రెండ్రోజులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాదర్బార్‌ను ఇకనుంచి ప్రజావాణిగా పిల వాలని సీఎం ఆదేశించారు. దీనిని ప్రతీ మంగళ, శుక్రవారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తా మన్నారు. ప్రజావాణికి ఉదయం 10లోగా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌కు చేరుకున్న వారికి అవకాశం ఇవ్వాలని సూచించారు. వికలాంగులు, మహిళలకు ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేయాలని, తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. తొలి ప్రజాదర్బార్ శుక్ర వారం నిర్వహించగా, ఆ తర్వాత రెండు రోజులు శని ఆదివారాలు సెలవు దినం కావడంతో ప్రజా దర్బార్ నిర్వహించలేదు, సోమ వారం ప్రజా దర్బార్ ఉన్నా, సీఎం రేవంత్‌రెడ్డి కాకుండా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నిర్వహించారు, అయితే దీనికి ఎవరెవరు హాజరవుతారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. సీఎం ప్రజావాణికి హాజరై విజ్ఞప్తులు స్వీకరిస్తే అవి త్వరితగతిన పరిష్కారం అవుతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 28న మరికొన్ని గ్యారంటీలు

### రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

### ఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీతో భేటీ

### స్పీకర్‌ను కలిసి ఎంపీ పదవికి రాజీనామా

**న్యూఢిల్లీ/నల్లగొండ:** అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేశామని, కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం డిసెంబర్ 28న మరికొన్ని గ్యారంటీలను ప్రారంభిస్తామని తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. వంద రోజుల్లో అన్ని గ్యారంటీలను అమలులోకి తెస్తామన్నారు. ఐదేళ్లలో రాష్ట్రంలో ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. భేటీలో ఆ శాఖ ఈఎన్‌సీ గణపతిరెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. అనంతరం కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్-విజయవాడ రహదారిని ఆరులేన్లుగా విస్తరించేందుకు చర్యలు చేపట్టాలని, తెలంగాణలోని 14 రహదారులను స్టేట్ హైవేలుగా మార్చాలని కేంద్రమంతిని కోరానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేసిన విజ్ఞప్తులకు గడ్కరీ సానుకూలంగా స్పందించారని వివరించారు. కేంద్రంతో తరచూ సంప్రదిస్తూ రాష్ట్రానికి వీలైనన్ని



ఎక్కువ నిధులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని కోమటిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రోడ్ల గుంతలను మట్టితో పూడ్చిందని, తమ ప్రభుత్వంలో అలా జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎవరిపైనా తాము కక్ష సాధింపులకు దిగబోమని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది ఢిల్లీలో కొత్త తెలంగాణ భవన్ నిర్మిస్తామన్నారు. ఈ విషయంపై మంగళవారం అధికారులతో సమీక్ష జరుపుతానని కోమటిరెడ్డి తెలిపారు. కాగా, మంత్రి కోమటిరెడ్డి తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. సోమవారం సాయంత్రం లోక్‌సభ స్పీకర్ ఓంప్రకాశ్ బిర్లాను కలిసి రాజీనామాపత్రాన్ని అందజేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గం నుంచి ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భువనగిరి ఎంపీ స్థానానికి ఆయన రాజీనామా చేశారు.


# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై త్వరలోనే శ్వేతపత్రం

### బీఆర్ఎస్ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి

### ప్రజా దర్బార్లు రాష్ట్రమంతటా నిర్వహిస్తాం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మధిర:** బీఆర్ఎస్ పాలనలో వనరులు దుర్వినియోగం కావడమే కాకుండా పాలన అస్తవ్యస్తమై సంపద దోపిడీకి గురైందని, సంస్థలు, వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మధిరలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తామని చెప్పారు. 2014 ముందు రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులపై శ్వేతపత్రం సిద్ధం చేసి సరైన సమయంలో, సరైన వేదికపై విడుదల చేస్తామని తెలిపారు. వ్యవస్థీకృతమైన



సమాజాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసి 70ఏళ్ల వెనుక ఉన్న ఆర్థిక అసమానతలు కలిగిన ఫ్యూడల్ సమాజాన్ని నిర్మించిందని విమర్శించారు. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీ మొదలుకుని గ్రామస్థాయి అధికారి వరకు ప్రతీ వ్యవస్థ, ప్రతీ కార్యాలయం ప్రజల కోసమే ఉందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించడమే ప్రస్తుత ప్రజాప్రభుత్వం ముందున్న కర్తవ్యమని తెలిపారు. ప్రజా దర్బార్లు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతాయని, ప్రజలు అందజేసే వినతులపై సమాధానం ఇచ్చేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమిస్తామని భట్టి తెలిపారు.

# డ్రగ్స్ అంటేనే వణుకు పుట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సీవీ ఆనంద్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మాదక ద్రవ్యాలను వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**గ్రేహౌండ్స్ మాదిరిగా నార్కోటిక్స్ బ్యూరో..:** రాష్ట్రంలో ప్రస్తుతమున్న యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు పూర్తిస్థాయి డైరెక్టర్‌ను నియమించాలని.. ఆ విభాగాన్ని బలోపేతం చేయాలని రేవంత్ ఆదేశించారు. ఈ విభాగానికి కావాల్సిన నిధులు, వనరులు, ఇతర సౌకర్యాలను సమకూర్చాలని సూచించారు. డ్రగ్స్ విక్రయాలు, వినియోగాన్ని నిరోధించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న గ్రేహౌండ్స్, ఆక్టోపస్‌ల మాదిరిగా టీఎస్ నాబ్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎక్సైజ్, ప్రొహిబిషన్, ఔషధ నియంత్రణ మండలి, పోలీస్ శాఖలకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

### సినీతారల డ్రగ్స్ కేసు ఏమైంది?

గతంలో సంచలనం సృష్టించిన సినీ తారల డ్రగ్స్ కేసుపై సీఎం రేవంత్ ప్రత్యేకంగా ఆరా తీసినట్టు తెలిసింది. ఆ కేసు గురించిన కీలక అంశాలను అధికారుల నుంచి వివరంగా తెలుసుకున్నట్టు సమాచారం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ పలుమార్లు సినీ తారల డ్రగ్స్ కేసు అంశాన్ని ప్రస్తావిస్తూ.. బీఆర్ఎస్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారంపై స్వయంగా కోర్టును సైతం ఆశ్రయించారు. ఈ క్రమంలో సోమవారం జరిగిన నార్కోటిక్స్ సమీక్షలో సీఎం హోదాలో డ్రగ్స్ కేసు వివరాలను ఆయన తెలుసుకున్నారు. సినీతారల కేసులో ఏం జరిగింది? ఇప్పుడా కేసు స్టేటస్ ఏమిటి? దర్యాప్తు ఎలా జరిగింది? నిందితుల నుంచి సేకరించిన ఎలక్ట్రానిక్ డివైజ్‌లను, ఇతర కీలక వస్తువులను ఫోరెన్సిక్ పరిశీలనకు ఎందుకు పంపలేదంటూ ప్రశ్నలు గుప్పించినట్టు సమాచారం. ఈ కేసులో ప్రతి ఒక్కరి విచారణ సందర్భంగా చేసిన వీడియో రికార్డింగ్‌లు, వారి కాల్‌డేటా, ఎలక్ట్రానిక్ డివైజ్‌లు, ఇతర ఆధారాలను కోర్టుకు సమర్పించామని.. చార్జిషీట్ కూడా నమోదు చేశామని అధికారులు వివరించినట్టు తెలిసింది.

# ఉద్యోగాలు.. ఇళ్లు.. భూ వివాదాలు

### ప్రజా దర్బార్‌లో ప్రధానంగా ఇవే సమస్యలు

### విజ్ఞాపన పత్రాలతో తరలివచ్చిన ప్రజలు

### జెన్‌కో ఏఈ పరీక్ష వాయిదా కోరిన అభ్యర్థులు

### అర్హులందరికీ న్యాయం చేస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్:** ప్రజాదర్బార్ (ప్రజావాణి)లో ప్రధానంగా చాలామంది తమకు ఉద్యోగాలు ఇవ్వాలని, భూ సమస్యలు పరిష్కరించాలని, ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నారు. సోమవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విజ్ఞాపన పత్రాలతో ప్రజలు భారీగా తరలివచ్చారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం అందరికీ న్యాయం చేస్తుందని భరోసానిచ్చారు. దరఖాస్తుదారులు తమ విజ్ఞాపనపత్రంలో సమస్యతో పాటు అడ్రస్, ఫోన్ నంబర్‌ను రాయాలని సూచించారు. తద్వారా దరఖాస్తుదారుల సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేం దుకు వీలవుతుందన్నారు.

### జెన్‌కో పరీక్ష వాయిదాపై సీఎంతో మాట్లాడతా: శ్రీధర్‌బాబు

ఈ నెల 17న నిర్వహించనున్న జెన్‌కో ఏఈ పరీక్షను వాయిదా వేయాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. అదే రోజు రెండు, మూడు పరీక్షలు ఉన్నట్లు అభ్యర్థులు వివరించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు మంత్రి తెలిపారు. సంబంధిత అధికారులతో చర్చించి పరీక్ష వాయిదాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. తమకు ఇచ్చే గౌరవ వేతనాన్ని ప్రతి నెలా రెగ్యులర్ గా ఇవ్వాలని మధ్యాహ్న భోజన వంట కార్మికులు విజ్ఞాపన పత్రం అందజేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, ఆయుష్ విభాగం డైరెక్టర్ హరిచందన, సీనియర్ ఐఏఎస్ అధికారి ముషారఫ్ అలీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రి పాల్గొన్నారు.

**ఇప్పటివరకు 4,471 వినతులు:** సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 8వ తేదీన మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ప్రారంభించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు వివిధ రకాల సమస్యలపై వినతి పత్రాలను సమర్పించేందుకు ప్రజా భవన్ కు పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు.

# 6 మంత్రి పదవులు... 15 మంది పోటీ



హైదరాబాద్, డిసెంబర్ 10 వాయిస్ టుడే తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మరో 11మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వాళ్లకి శాఖలు కూడా కేటాయించారు. రేవంత్ బలగంలో మరో ఆరుగురికి అవకాశం ఉంది. కేబినెట్‌లో ఖాళీగా ఉన్న ఆ స్థానాల కోసం కాంగ్రెస్ పార్టీలో భారీగా పోటీ నెలకొంది. ఏకంగా 15 మందికి పైగా పోటీపడుతున్నారు. ఎమ్మెల్యేలతో పాటు పోటీ చేసి ఓడిన వాళ్లు, అసలు పోటీ కూడా చేయని వాళ్లు సైతం మంత్రి పదవి ఆశిస్తున్నారు.వాళ్లలో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే వివేక్, మల్రెడ్డి రంగారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, మధుయాష్కి, అద్దంకి దయాకర్, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సహా పలువురు కీలక నేతలు మంత్రి పదవి ఆశిస్తున్నారు. వీళ్లంతా తమదైన స్టైల్‌లో లాబీయింగ్ చేస్తున్నారు. పార్టీ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారీ నేతలు. అయితే జిల్లాలు, ప్రాంతాలు, సామాజికవర్గాల సమీకరణాల ఆధారంగానే మిగిలిన కేబినెట్ బెర్తులు భర్తీ చేసే ఆలోచనలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం.

ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రాధాన్యం..

ప్రస్తుతం మంత్రులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు, నల్గొండ నుంచి ఇద్దరు, మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సీఎంతో పాటు జూపల్లి కృష్ణారావు మంత్రిగా ఉన్నారు. కరీంనగర్ నుంచి కూడా పొన్నం, దుద్దిళ్లకు కేబినెట్ బెర్త్ దక్కింది. ఇక వరంగల్ నుంచి సీతక్క, కొండా సురేఖ.. మెదక్ నుంచి దామోదర రాజనర్సింహా.. టీమ్ రేవంత్‌లో భాగమయ్యారు. ఇక ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి ప్రస్తుతం ఎవరినీ కేబినెట్‌లోకి తీసుకోలేదు. కాబట్టి ఆ జిల్లాలకే మొదటి ప్రాధాన్యత ఉంటుంది ఆదిలాబాద్ నుంచి గడ్డం బ్రదర్స్ మధ్యే పోటీ నడుస్తోంది. చెన్నూరులో గెలిచిన వివేక్, బెల్లంపల్లిలో గెలిచిన వినోద్ కేబినెట్ బెర్త్ కోసం లాబీయింగ్ మొదలెట్టేశారు. రేవంత్ మీద వివేక్ నమ్మకం పెట్టుకున్నారు. కానీ వినోద్ ఏకంగా ఢిల్లీ వెళ్లి మరీ తనకు మంత్రి పదవి కావాలని పార్టీ అధిష్ఠానానికి వినతిపత్రం ఇవ్వడంతో ఈ ఇద్దరిలో ఎవరిని తీసుకోవాలనే దానిపై పార్టీ తేల్చుకోలేకపోతోంది. మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ.. కేబినెట్ రేసులో బోధన్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యేలు..

ఇక నిజామాబాద్ విషయానికి వస్తే మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఈయన నిజామాబాద్ అర్బన్‌లో ఓడినప్పటికీ ఎమ్మెల్సీ ఇచ్చి కేబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వీళ్లతో పాటు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావ్ కూడా కేబినెట్ ప్రయత్నాల్లో ఉన్నారుఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మల్రెడ్డి రంగారెడ్డి పేరు పరిశీలనలో ఉన్నాయి. హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరూ గెలవలేదు. అయినప్పటికీ మైనార్టీ కోటాలో ఫిరోజ్‌ఖాన్‌కు కేబినెట్ బెర్త్ ఇచ్చే అవకాశం ఉంది. అయితే షబ్బీర్ అలీకి ఓకే అయితే ఫిరోజ్‌ఖాన్‌కి అవకాశాలు సన్నగిల్లుతాయి. గ్రేటర్ నుంచి మైనంపల్లి హన్మంతరావు, అంజన్ కుమార్ యాదవ్, మధుయాష్కి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ కూడా కేబినెట్ బెర్తు ఆశిస్తున్నారు. ఎస్టీ సామాజికవర్గానికి మంత్రి పదవి ఇవ్వాల్సి వస్తే బాలూనాయక్‌కి అవకాశం ఉండనుంది. వారం, పది రోజుల్లో ఫుల్ కేబినెట్ కొలువుదీరే అవకాశం ఉంది. అందుకే ఆశావహులంతా తీవ్ర ప్రయత్నాల్లో ఉన్నారు. అయితే మంత్రి పదవి ఎవరిని వరిస్తుందనేది చూడాలి మరి.

## కౌన్సిల్ లో కాంగ్రెస్ బలహీనం...

హైదరాబాద్, డిసెంబర్ 11, (వాయిస్ టుడే) సంపూర్ణ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలిచి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. క్యాబినెట్ ఏర్పడింది పరిపాలన మొదలైంది. అయితే శాసన మండలిలో మాత్రం ఇంకా భారత రాష్ట్ర సమితి మెజారిటీ సభ్యులతో హవా కొనసాగించనుంది. మొత్తం తెలంగాణ కౌన్సిల్ లో 40 సీట్లు ఉన్నాయి. అందులో కాంగ్రెస్ ఉన్నది ఒకే ఒక్క సీటు.. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గెలిచిన జీవన్ రెడ్డి మాత్రమే ఇప్పుడున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ. ఎంఐఎం కు రెండు సీట్లు, బీజేపీకి ఒక ఎమ్మెల్సీ, ఇండిపెండెంట్ గా మరో ఎమ్మెల్సీ ఉన్నారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందింది నలుగురు ఎమ్మెల్సీలు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కడియం శ్రీహరి, కసిరెడ్డి నారాయణరెడ్డి లు ఎమ్మెల్యేలుగా గెలిచి తాజాగా ఎమ్మెల్సీలుగా రాజీనామా చేశారు. ఈ నాలుగు స్థానాలకు ఎన్నికలు రావాల్సి ఉంది. ఇందులో కూడా కడియం శ్రీహరి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. తాజాగా అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇందులో ఒకటి మాత్రమే కాంగ్రెస్ కు వస్తుంది మరొకటి బీఆర్ఎస్ కు వెళ్లే అవకాశం ఉంది. ఇక రెండు ఎమ్మెల్సీలు గవర్నర్ వద్ద ఖాళీగా ఉన్నాయి. అవి కూడా తాజాగా ఏర్పడిన ప్రభుత్వం సిఫారసుతో రెండు కాంగ్రెస్ కు వచ్చే అవకాశం ఉంది.ఇక గ్రేటర్ ఎన్నికల్లో ఒకటి లోకల్ బాడీ ఎన్నికల్లో మరొకటి ఖాళీ అయింది. ఇవన్నీ పోను ఇప్పటికీ భారత రాష్ట్ర సమితికి 28 మంది ఎమ్మెల్సీలు కౌన్సిల్లో ఉన్నారు. 2025 వరకు కొత్తగా ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అయ్యే అవకాశం లేదు. గతంలో తెలంగాణ ఏర్పడిన కొత్తలో బీఆర్ఎస్‌కు ఇదే పరిస్థితి. అప్పటికే ఉన్న కాంగ్రెస్ టిడిపి ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకొని లెజిస్లేటివ్ పార్టీలను విలీనం చేసుకుంది బీఆర్ఎస్. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్సీలను చేర్చుకుంటుందా లేక ఇంకేదైనా వ్యూహంతో ముందుకు వెళుతుంది అనేది ఆసక్తిగా కనిపిస్తుంది.



## కాంగ్రెస్, ఎంఐఎం కొత్త పొత్తులు పొడుస్తాయా...

హైదరాబాద్, డిసెంబర్ 11, (వాయిస్ టుడే) రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు అన్నది నానుడి.. ఇప్పుడు పరిస్థితి చూస్తుంటే అలానే అనిపిస్తోంది... తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. సీఎంగా రేవంత్ రెడ్డి, కొత్త మంత్రులు కూడా ప్రమాణాస్వీకారం చేశారు. అసెంబ్లీలో కొత్తగా గెలుపొందిన ఎమ్మెల్యేలు సైతం ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ రాజ్‌భవన్‌లో గవర్నర్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి, అసెంబ్లీలో ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు బహిష్కరించారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. సీఎంగా రేవంత్ రెడ్డి, కొత్త మంత్రులు కూడా ప్రమాణాస్వీకారం చేశారు. అసెంబ్లీలో కొత్తగా గెలుపొందిన ఎమ్మెల్యేలు సైతం ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ రాజ్‌భవన్‌లో గవర్నర్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి, అసెంబ్లీలో ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు బహిష్కరించారు. పాలిటిక్స్‌లో శాశ్వత శత్రువులు, మిత్రులు ఎవరూ ఉండరన్నది జగమెరిగిన సత్యం. తాజాగా జరిగిన కీలక పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్– ఎంఐఎంల మధ్య పాత పొత్తు కొత్తగా పొడిచిందా..? అనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీని నియమించడంతోఆ పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపింది. మొన్నటి ఎన్నికల్లో నువ్వా.. నేనా..? అన్నట్టూ ఇరు పార్టీల నేతల మధ్య మాటల తూటాలు పేలాయి. పాతబస్తీ సెంట్రిక్‌గా రాజకీయాలు వ్యూహ, ప్రతి వ్యూహాలతో పిక్స్ చేరాయి. ఎలాగైనా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాలని కొన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టిందన్న ఆరోపణలు వినిపించాయి. ఫలితాలు కూడా అదే తీరుగా రావడం గమనార్హం. ఇంకో కోణంలో బీజేపీకి .. ఎంఐఎం బీ టీమ్ అంటూ సోషల్ మీడియలో వార్తలు వైరల్‌గా మారాయి. ఈ వార్తలను ఖండించిన అసదుద్దీన్ వీటిపై వివరణ ఇచ్చుకోవల్సి వచ్చింది.. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తోందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినా..




రిజల్ట్స్ మాత్రం భిన్నంగా వచ్చాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీ చేసిందన్న ఆరోపణలు వినిపించాయి. కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తే ఒక విధంగా అది బీజేపీకి ప్లస్ అవుతుందని ఊహించిన ఆ పార్టీ సీనియర్లు కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుంటే బెటరంటూ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బహిరంగ మద్దతు ప్రకటించిన ఎంఐఎం, తాజాగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం అక్బరుద్దీన్ ఒవైసీని నియమించడంతో.. కొత్త పొత్తులకు క్లూ కావొచ్చంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలోనూ కాంగ్రెస్ తో దోస్తి చేయడంతో ఈ అనుమానాలు మరింత బల పడుతున్నాయిఇదే నిజం అయితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇరు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఒకటి రెండు సీట్లు ఎంఐఎంకు పోగా.. మిగిలిన సీట్లలో ముస్లిం ఓట్లతో ఎక్కువ స్థానాలు గెలుచుకోవచ్చని అభిప్రాయంలో ఉంది కాంగ్రెస్. పొత్తు కుదిరితే కేంద్రంలో ఒకవేళ ఇండియా కూటమి అధికారంలోకి రాకున్నా.! తెలంగాణలో అధికారపార్టీతో పాలన కొనసాగించవచ్చని ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.. ఏది ఏమైనా పదేళ్ల నుంచి బీఆర్ఎస్‌తో స్నేహం చేసిన ఎంఐఎం ఆ పార్టీతోనే కొనసాగుతుందా? లేక ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీవైపు ఉంటుందా? వేరే పరిణామాలు ఏమైనా ఉంటాయా అనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. వీటిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల జోనల్ లెవెల్ క్రీడలు ముగింపు

### విజేతలకు బహుమతులు అందించిన బోయిన్పల్లి ఇన్స్పెక్టర్లు లక్ష్మీనారాయణ రెడ్డి, నాగయ్య

కంటోన్మెంట్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) విద్యార్థులకు చదువు తోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని క్రీడలు మానసిక విలాసాని కలిగిస్తాయని బోయినపల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి పేర్కొన్నారు .. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాటశాలలు ,వసతి గృహాల 9 జిల్లా జోనల్ లెవల్ కబడ్డీ, ఖో ఖో, వాలిబాల్, చెస్, క్యారం బోర్డు, టెన్నికాయిట్ బాల బాలికల ఆటలపోటీలు మూడు రోజులపాటు గిరిజన సంక్షేమ శాఖ అద్వర్యం లో సికింద్రబాద్ బోయినపల్లి లోని బోయినపల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ లో జరిగాయి. ఈ క్రీడలలో వివిధ జిల్లాకు చెందిన ఎనిమిది వందల మంది బాల బాలికలు పాల్గున్నారు. ఈ క్రమం లో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాటశాలలు ,వసతి గృహాల క్రీడల ఫైనల్ పోటీలు ఆదివారం రాత్రి ముగిసిన క్రీడలలో ఓవర్ అల్ ఛాంపియన్స్ విన్నర్స్ గా హైదరాబాద్ జిల్లా.. రనర్స్ గా వికారాబాద్ ట్రోఫీలను కైవసం చేసుకున్నారు , ఈ క్రీడల ముగింపు వేడుకలు బోయినపల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగయ్య, తెలంగాణ గిరిజన శాఖ డిప్యూటీ డైరెక్టర్ సంధ్యారాణి, తెలంగాణ ఫిస్ట్ బాల్ అసోసియేషన్ ఛైర్మెన్ జంపన్న ప్రతాప్, బోయిన్పలి ఎస్సై లు నాగేంద్రబాబు, విజయ్



కాంత్ , లు ముఖ్య అతిధులు గ పలుగుని ఫైనల్ పోటీలను ప్రారంభించారు, ఈ నేపధ్యంలో ఖో ఖో, కబడ్డీ, వాలీ బాల్ ఫైనల్ పోటీలను తిలకించారు, అనంతరం విజేతలుగ నిలిచినా క్రీడాకారులకు బహుమతులను సర్టిఫికెట్లను అందజేశారు

అనంతరం ఈ క్రీడలు సకాలం లో విజయ వంతంగా ముగించిన బోయినపల్లి ఎస్టి హాస్టల్ ప్రిన్సిపాల్ బానోతు లాలూ నాయక్, ఆయనకు సహకరించిన బాలికల హాస్టల్ ప్రిన్సిపాల్ జ్యోతి, నీలిమ, మాధురిను తెలంగాణ గిరిజన శాఖ డిప్యూటీ డైరెక్టర్ సంధ్యారాణి అభినందించారు, అంతరం హైదరాబాద్ జిల్లా గిరిజన విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకర్షించాయి .. ఈ కార్యక్రమం లో తెలంగాణ గిరిజన శాఖ స్పోర్ట్స్ అధికారిని జ్యోతి, హెచ్ డబ్ల్యు ఓ నిర్మల, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఇంచార్జి, మేడ్చల్ జిల్లా చెస్ సెక్రటరీ సుధీర్, సి ఎస్ ఏ బి సభ్యుడు జె .రవిలతో పాటు వివిధ జిల్లాల పిఈటిలు కోచ్‌లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గున్నారు.

## ప్రభుత్వాలు మారినా ఆగని కబ్జాలు

**–సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 11) : గత ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని, అధికారంలోకి వస్తే కబ్జాలను అరికట్టి, కబ్జాదారుల పై కఠినచర్యలు తీసుకుంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ కబ్జాదారులు అవేమి పట్టించుకోకుండా పట్టపగలు కబ్జాలు చెయ్యడం ఘోరమని అన్నారు. అధికారులకు కబ్జాల గురించి తెలిసీ కూడా ఉదాసీనత వ్యవహరించడం వల్ల పేద ప్రజలను కబ్జాదారులు లక్షల్లో మోసంచేస్తున్నారని ఇప్పటికైనా వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ మండలం లో జగతగిరిగుట్ట 348/1, గాజులరామరంలో 342, 326, 307, 306, లలో ఉన్న మొత్తం ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఈ విషయంపై రేపు కలెక్టర్ ని కలిసి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతామని, లేకపోతే ప్రజాదర్బార్ లో సీఎం కు వినతిపత్రం ఇస్తామని హెచ్చరించారు.



## ప్రమాదంలో మృతి చెందిన భవన నిర్మాణ కుటుంబానికి అండ

**రూ. 7 లక్షల రూపాయల చెక్కును భాదిత కుటుంబానికి అందజేత**



కూకట్ పల్లి : డిసెంబర్ 11(వాయిస్ టుడే) మూసాపేట్ సర్కిల పరిధిలో నివాసం ఉంటున్న శ్రీకాకుళం జిల్లా, పెద్ద కొత్తూరు మండలం, మాకువరం గ్రామానికి చెందిన గార ఖగేశ్వర రావ తాపీ మెస్త్రీ పని చేస్తూ గోకుల్ ప్లాట్స్ వద్ద కొత్తగా నిర్మాణంలో ఉన్న భవనం యొక్క4 వ అంతస్తులో పనిచేస్తూ ప్రమాదవశాత్తు కిందకు పడి గత ఆదివారం ఉదయం 10 గంటలకు మరణించారు. అతని భార్య హేమలత, వీరికి ఇద్దరు పిల్లలు సోమవారం జరిగిన సంఘటనను మెస్త్రీ యూనియన్ సభ్యుల ద్వారా తెలుసుకొని సంఘటన స్థలానికి బీజేపీ ఓబీసీ మోర్చా మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ పోలాకి వెంటనే చేరుకొని సదరు బుల్డింగ్ యజమానితో మాట్లాడి బాధిత కుటుంబసభ్యులకు రూ. 7 లక్షల రూపాయల చెక్కును భాదిత కుటుంబానికి నష్టపరిహారం అందేలా కృషిచేశారు. జరిగిన ఘటనకు వెంటనే స్పందించి బాధితుల తరపున మాట్లాడి న్యాయం జరిగేలా చేసిన బీజేపీ మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ కి, బీజేపీ కె బి హెచ్ బి కాలనీ కాంటెస్టడ్ కార్పొరేటర్ ప్రితం రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు కొల్లి వెంకట్, జనసేన నాయకులు సూర్య, సుదర్శన్, రామ్ మరియు మెస్త్రీ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 11) : జగద్గిరిగుట్టలోని శివాలయంలో జరిగిన హోమం, భగత్ సింగ్ నగర్ లోని శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి, అయ్యప్ప మాలదారులతోకలిసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూరారం శ్రీ విజయ దుర్గ దేవస్థానంలో ఘనంగా నవచండీ యాగం....

**మహా పూర్ణ హుతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే**



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 11) : ఈరోజు 130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం మార్కెట్ రోడ్డులో గల శ్రీ విజయ దుర్గ దేవస్థానంలో ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ శ్రీరామశర్మ చక్రధారి, దేవస్థాన అధ్యక్షులు వెంకట స్వామి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న నవ చండీ యాగం కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతతతో పాటు పనుల్లో విజయం చేకూరుతుందన్నారు. అంతక ముందు దేవాలయ కమిటీ సభ్యులు దేవస్థాన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద కి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ ఛైర్మన్ మన్నే రాజు, మాజీ కౌన్సిలర్ రంగా రావు, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు ప్రభాకర్ ముదిరాజ్, శ్రీనివాస్, రవి, వారాల వినోద్, కె.శ్రీకాంత్, దేవస్థానం కమిటీ సభ్యులు యాదగిరి, శ్రీను, సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, రాజ్ కుమార్, దొరబాబు, రఘు, రాము, అరవింద్, వినోద్, శివ, బాల్ రాజ్, మహేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే, యువనేతకు శుభాకాంక్షల వెల్లువ...

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 11) : యువ నాయకులు, విద్యావంతుడు, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కి శుభాకాంక్షలు తెలిపేందుకు కుత్బుల్లాపూర్ కి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్దకు చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నేను ఎన్నడూ మర్చిపోని విధంగా ఇంతటి అఖండ విజయాన్ని అందించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనచిత్రం
హైదరాబాద్
మంగళవారం, 12 డిసెంబరు, 2023

## సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టి.ఎమ్.టి. డి.ఏ. యూనియన్



జూబ్లీహిల్స్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే) : మోతినగర్చఆదివారం మోతినగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన తెలంగాణ మూవీ,టీవీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం విజవంతంగా ముగిసింది. సభలో తొలి పలుకులుకులుగా యూనియన్ అధ్యక్షులు ఏ.రాజశేఖర్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి పదవిని అధిష్టించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి సభని ప్రారంభించడం జరిగింది.. యూనియన్ లో నూతనంగా చేరిన సభ్యులకు యూనియన్ స్థాపన, అభివృద్ధిని వివరిస్తూ ప్రస్తుత కమిటీ యూనియన్ నూతన భవన సముదాయం కోసం ప్రయత్నం చేస్తున్నామని అది త్వరలో పూర్తి చేయాలని ఆ దిశగా ప్రస్తుత కార్యవర్గం సభ్యులు కృషి చేస్తున్నారని తెలియజేసారు. తరువాత యూనియన్ కోశాధికారి నూకరాజు మాట్లాడుతూ యూనియన్ లో జరిగిన జమా ఖర్చుల గురించి సభ్యులకు వివరించి, సభ్యులు అడిగిన సందేహాలని నివృత్తి చేయడం జరిగింది..తదుపరి యూనియన్ ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ లో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురుంచి సభ్యులకు వివరించారు. సమావేశంలో యూనియన్ ఫౌండర్ ప్రెసిడెంట్ సి.ఎస్.సుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మునింద్ర బాబు, ఉపాధ్యక్షులు శ్రీమతి పద్మరేఖ, శ్రీనివాస్ రాథోడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.పుల్లారెడ్డి, జాయింట్ సెక్రెటరీలు కనకదుర్గమ్మ, విరేష్, యూనియన్ ఎక్సిక్యూటివ్ కమిటీ మెంబర్స్, ఫౌండర్ మెంబర్స్, సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిసెంబర్ 14న కవితా దుందుభిని విజయవంతం చేయండి: చింతా గణేష్



సికింద్రాబాద్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ సాహిత్య వేదిక ఆరవ వార్షికోత్సవం సందర్భంగా ఓయూలో ఈ నెల14 న కవితా దుందుభి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ చింతకింది కాశీం చెప్పారు. ఈ మేరకు సోమవారం కవితా దుందుభి గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఆర్ట్స్ కలశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతాగణేష్ హాజరై గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమానికి విద్యార్థులు, పరిశోధకులు, సాహిత్యాభిలాషులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ లో సాహిత్య విలువలను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో జరగాలని ఆకాంన్షించారు. ఇలాంటి కార్యక్రమాలకు ఆర్ట్స్ కాలేజీ నుండి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. అనంతరం ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ, ఉస్మానియా యూనివర్సిటీలో సాహిత్య చర్చల కోసం 2017లో పరిశోధక విద్యార్థులు నిర్మాణం చేసిన ఓయూ సాహిత్య వేదిక అనే సంస్థ చేస్తున్న కవితా దుందుభి కార్యక్రమానికి అందరూ హాజరై కవితా గానాన్ని వినాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ సాహిత్య వేదిక కార్యవర్గ సభ్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను పరామర్శించిన మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్



కంటోన్మెంట్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) సోమాజీ గూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నగేష్.



**సోమాజీగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని పరామర్శించడానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి కేటీఆర్ తో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తదితరుల దృశ్యం.**

**- ఉప్పల్, వాయిస్ టుడే ప్రతినిధి**

# మురుగు నీటితో చేపలు చనిపోతున్నాయి

- **తూము మూసివేయడం, మురుగు నీరు వచ్చి చేరడం ప్రధాన కారణం**
- **కాలుష్యం ఎక్కువై ఆక్సిజన్ తగ్గి చనిపోతున్న చేపలు**
- **దుర్వాసన, దుర్గంధంతో ఇక్కడి ప్రజల ఇబ్బందులు**
- **గుర్రపు డెక్క పెరగడంతో పాములు కూడా తిరుగుతున్నాయి.**
- **చచ్చిన చేపలకు అలవాటైన కుక్కలు, పందులు**



చెంగిచెర్ల, వాయిస్ టుడే, డిసెంబర్ 11 : ఇది ఎక్కడో కాదు, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా, మున్సిపాలిటీల్లోనే అతి పెద్దదైన బోడుప్పల్ మున్సిపాలిటి. బోడుప్పల్ పీర్జాదిగూడ జంట కార్పోరేషన్. ఇది ఎక్కడో ఊరు చివర ఉంది అన్నట్లు కూడా లేదు. చెంగిచెర్ల డిపో వద్ద... వరంగల్ హై వేకు దగ్గరగా చెర్లపల్లి నుండి చెంగిచెర్ల మేడిపల్లికి వచ్చే 100 ఫీట్ల రోడ్‌కు ఆనుకొని ఉంది. దీనికి ఇద్దరు మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు ఉన్నారు. ఇక్కడి నుండి గత ప్రభుత్వం ఎస్ ఎన్ డీ పీ ద్వారా 110 కోట్లు కేటాయించింది. టెండర్ వచ్చింది. వర్క్ ఆర్డర్ కూడా వచ్చింది. పనులు కూడా మొదలు పెట్టి మళ్లీ ఆపివేసింది. ఎన్నో పనులకు కేటిఆర్, మల్లారెడ్డి శంఖుస్థాపనలు చేసి శిలాఫలకాలను ఏర్పాటు చేసి కూడా 2 సంవత్సరాలు దాటింది. ఈ సమస్య ముఖ్యంగా 2020లో వరదల కారణంగా పై నున్న కాలనీల నుండి వరద నీరు వచ్చి ఇక్కడ నిలిచిపోయి అలానే ఉండిపోయాయి. దీనికి తోడు పలు కాలనీల డ్రైనేజీ నీరు కూడా దీనిలోకే చేరి బయటికి పోయే మార్గం లేక మురుగు కూపంగా మారి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇక్కడి ప్రజలు. 2




సంవత్సరాలు కరోనా కారణంగా, వచ్చిన టెండర్‌కు పనులు కూడా జరగలేదు. తీరా పనులు చేద్దాం అన్న సమయానికే ఎలక్షన్స్ రావడంతో పనులను ఆపివేసారు. ఇప్పుడు ప్రభుత్వం కూడా మారింది కాబట్టి మార్పు మొదలవుతుందనే ఆశతో ఇక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారు.

ఈ చెరువులో చేప పిల్లలు వేసి పెంచే మత్సకారులకు కూడా చాలా నష్టం వాటిల్లుతుంది. ఎందరికో జీవనోపాధి కూడా పోతుంది. పెద్ద పెద్ద చేపలు సుమారు 5 నుండి 6 కిలోలు ఉన్నటువంటి చేపలు చాలా చెరువు మొత్తం చనిపోయి దుర్వాసనను వెదజల్లుతున్నాయి. దీనికి తోడు ఇందులో గుర్రపుడెక్క కూడా అతి తక్కువ సమయంలోనే చెరువు మొత్తం వ్యాపించింది. ఈ సమస్యను అధికారుల వద్దకు ఎన్ని సార్లు తీసుకెల్లినా ఫలితం లేకుండా పోతుంది అని నగర వాసులు, కాలనీ వాసులు నిరాశతో ఉన్నారు. ఎగువ కాలనీల నుండి రాజేశ్ నగర్, ఎంఎల్ఆర్ కాలనీ, గణేష్ నగర్, మాతా అదవింద్ నగర్, సాయి రెసిడెన్సి, సాయి నగర్, శ్రీనివాస్ నగర్, పలు కాలనీల డ్రైనేజి నీరు వచ్చి చేరుతుంది. కానీ ఇందులో నుండి నీరు బయటికి పోలేక కాలుష్యం ఎక్కువై, చెరువు సామర్థ్యం తక్కువై, మురుగు నీరు ఎక్కువై మంచిగా ఉన్న నీరు మొత్తం కలుషితమై, ఎన్నో ప్రాణులు చనిపోతున్నాయి. పాములు కూడా ఎక్కువై పక్కనే ఉన్న ఇండ్లల్లోకి కూడా వస్తున్నాయి.

ఈ దుర్వాసన వల్ల ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వెల్లే పాద చారులకు చేపలను పీక్కు తింటున్న కుక్కలు, పందులు దర్శన మిస్తున్నాయి. వీటి వల్ల పిల్లలు, పెద్దలు బయటికి రాలేక పోతున్నారు.

ఇకనైనా ఇక్కడి ఇబ్బందులు తొలగిపోతే ఇక్కడి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారు. ఈ చెరువును సుందరీకరణ చేపట్టి వాకింగ్ ట్రాక్, పార్క్ మొదలైనవి ఏర్పాటు చేస్తే ప్రజలు ఇంకా సంతోషిస్తారు. దీనిని మినీ ట్యాంక్ బండ్ చేస్తామని గతంలోనే ఇక్కడి డిప్యూటీ చెప్పారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కూడా నీరు బయటికి పోయే విధంగా తూము తీయడం, ట్యాంక్ లెవల్ స్థాయిని తగ్గిస్తే నీరు ఇంకా ఎక్కువ బయటికి పోయి దుర్వాసన, దుర్గంధం తగ్గే అవకాశం కూడా ఉంది. అలాగే చెరువులోకి డ్రైనేజీ నీరు కలవకుండా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ ఎస్ఎన్‌డీపీ పనులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది అని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.


కేటీఆర్ శంకుస్థాపన చేసిన
పనులకూ నిధుల్లేవ్
పీర్జాదిగూడలో నిలిచిపోయిన స్ట్రామ్ వాటర్ పనులు

> **గత ప్రభుత్వం ఎస్ ఎన్ డీ పీ ద్వారా 110 కోట్లు కేటాయించింది. టెండర్ వచ్చింది. వర్క్ ఆర్డర్ కూడా వచ్చింది. పనులు కూడా మొదలు పెట్టి మళ్లీ ఆపివేసింది. ఎన్నో పనులకు కేటిఆర్, మల్లారెడ్డి శంఖుస్థాపనలు చేసి శిలాఫలకాలను ఏర్పాటు చేసి కూడా 2 సంవత్సరాలు దాటింది.**

## కోదండరాం ను కలిసిన బీసీ ఏ గ్రూప్ ప్రతినిధులు



సికింద్రాబాద్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ కొరకు జేఏసీ పిలుపుమేరకు తెగించి కొట్లాడితే రాష్ట్ర ఏర్పడిందే తప్ప ప్రభుత్వ పథకాలు దక్కలేదని తెలంగాణ రాష్ట్ర బీసీ ఏ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ బాగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో బాగుపడలే కనీసం స్వరాష్ట్రంలో బతుకులు మారుతాయి అనుకుంటే ఇంకా దిగజారి పోయామన్నారు.

ఈ మేరకు సోమవారం నాంపల్లి లోని తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో ఉద్యమ నేత పార్టీ అధ్యక్షులు కోదండరాం ను పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ నరహరి, భాగయ్య కలిశారు. తెలంగాణలో తొలగించిన ఆంధ్ర ప్రాంతానికి చెందిన 27 కులాలను మళ్లీ ఆ జాబితాను తిరిగి బీసీ ఏ గ్రూపులో చేర్చాలని ప్రయత్నాలు చేస్తున్నారని కోదండరాం కు వివరించారు. ఇది జరిగితే అత్యంత దారిద్ర రేఖకు దిగువన ఉన్న కులాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రొఫెసర్ బాగయ్య, ఎమ్మెస్ నరహరి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఏ గ్రూప్లో ఉన్న కులాలు అత్యంత నెగ్లెట్ కాబడ్డాయని, దీనితో ఆ కులాలు అత్యంత వెనుకబడి దౌర్భాగ్య స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు ఈ కులాలను పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రభుత్వ ఫలాలు వీరికి అందని ద్రాక్షగా మిగిలిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇదే తరుణంలో ములిగే నక్క మీద గుద్దు పడినట్టు ఆంధ్ర కు చెందిన బిసి 27 కులాలను మళ్లీ తెచ్చి తెలంగాణలో చేర్చితే ఈ కులాలు మరింత దిగజారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మరోపక్క ఆర్ కృష్ణయ్య ఆంధ్ర రాష్ట్రానికి చెందిన పదవిలో ఉంటూ ఆ కులాలను తెలంగాణలో కలపాలంటూ మాట్లాడడం ప్రయత్నాలు చేయడం తగదన్నారు.

బీసీ నేతగా ఉన్న మీకు వీరి స్థితిగతులు తెలువావా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత మినిస్టర్స్ ఎట్టి పరిస్థితుల్లో తొలగించిన ఈ కులాలను చేర్చొద్దని కోరారు. మాకు జరుగుతున్న అన్యాయాలపై కోదండరాం దృష్టికి తీసుకెళ్లామని ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఖాళీగా ఉన్న లా కోర్సుల సీట్లను భర్తీ చేయాలి: కొమ్ము శేఖర్ మాదిగ



సికింద్రాబాద్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న వివిధ లా కోర్సుల సీట్లను భర్తీ చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సామాజిక తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్ తో కలిసి టీఎస్ సెట్, టీఎస్ పీజీఎల్ సెట్ అడ్మిషన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కొమ్ము శేఖర్ మాదిగ మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీలో ప్రతి సంవత్సరం లా కోర్సులో 15 నుండి 20 సీట్లు ఖాళీగా ఉంటున్నాయన్నారు. న్యాయ విద్య పట్ల గ్రామీణ ప్రాంత విద్యార్దులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. యూనివర్సిటీలలో ఉన్న ఆయా ఖాళీలపై ప్రత్యేక దృష్టి సారించి భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో లా కోర్సులలో సీట్లను భర్తీ చేయడంలో భాగంగా చివరి దశ అనంతరం ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వాళ్లకు పదవులు

### ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి): పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వాళ్లకు పదవులు దక్కుతాయని, జెండా మోసి, పార్టీ కోసం శ్రమించిన వారికి పార్టీ అండగా ఉంటుందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలపై ఉప్పల్ ఏ బ్లాక్ పరిధిలో సమీక్షా సమావేశంలో పరమేశ్వర్ రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఉప్పల్ నియోజకవర్గంలోనూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి పార్టీ శ్రేణులు తీసుకెళ్లాలని పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పార్టీ ఆరు గ్యారెంటీలు హామీ ఇస్తే, రెండు గ్యారెంటీలు అమలవుతున్నాయని... దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.కార్యకర్తలకు తాను అండగా ఉంటానని, సీఎం రేవంతన్న చొరవతతో ఉప్పల్ నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చేసుకుందామని పరమేశ్వర్ రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది అఖి రెడ్డి,తవిడబోఈన గిరిబాబు, తోఫిక్,మురళీ గౌడ్,మేకల రామకృష్ణ రెడ్డి , సుధాకర్ రెడ్డి,జలీల్ పాషా,బోరంపెట కృష్ణ,ఖాజా మౌలానా ,తేలికల మోహన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు బకరం లక్ష్మణ్,విజయ్, కొంపల్లి బాలరాజు,ప్రకాష్ రెడ్డి,రాఫిక్, రాఘవ్ రెడ్డి,రాజు, అమరేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ గవర్నమెంట్ స్కూల్‌ని సందర్శించిన చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 11) : 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లో కుత్బుల్లాపూర్ గ్రామం లో కుత్బుల్లాపూర్ గవర్నమెంట్ హై స్కూల్ లో శానిటైజషన్ మరియు కాంపౌండ్ వాల్ గేట్ వీరిగిపోవడంతో తో పిల్లలకు తీవ్రమైన ఇబ్బంది కల్గుతుందని హెడ్ మాస్టర్ కమల్ సింగ్ తెలియజేయడంతో కుత్బుల్లాపూర్ గవర్నమెంట్ స్కూల్ లో సందర్శించి స్థానిక సమస్యలను హెడ్ మాస్టర్ ను మరియు పిల్లలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులతో మరియు నూతనంగా మన ఊరు మన బడి కార్యక్రమం లో శాంక్షన్ అయినా నిధుల తో పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమం లో 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షుడు పులి బలరాం, నార్లకంటి దుర్గయ్య, సాయిలు, సందీప్ గౌడ్, వీరేశం, లక్ష్మి, వనజ, వినోద్, శ్రవణ్, శివ,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చిడ్ ది ఇంటర్నేషనల్ స్కూల్... నిర్లక్ష్యం..!

**స్కూల్ వద్ద తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల అందోళన..**
**తల్లిదండ్రులు ప్రిన్సిపల్ కాళ్ళు కింద ఉండాలంట...**
**మేడ్చెల్ జిల్లా మేడిపల్లి పీర్జాదిగూడలో ఘటన..**

మేడిపల్లి, డిసెంబర్ 11 (వాయిస్ టుడే) : ఇచ్చిన హామీని నెరవేర్చలేదని ఓ పాఠశాల వద్ద తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు అందోలనకు దిగిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో జరిగింది. తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడలో గత అకాడమీక్ లో ప్రారంభమయినా ఆర్చిడ్స్ ధి ఇంటర్నే షనల్ స్కూల్ లో అడ్మిషన్ అప్పుడు మాయమాటలు చెప్పి తమ పిల్లలను జాయిన్ చేసుకున్నారని, ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు సరె, ఇప్పుడు తల్లిదండ్రలకు నిర్లక్షంగా సమాధానం చెపుతూ విద్యార్థు లను, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురించేస్తున్నా రని, పాఠశాలలలో కనీస సౌకర్యాలు లేవని, సరైన విద్యార్హతలు గల టీచర్స్ లేరని, లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని కానీ సరైన విద్యాబ్యాసం చెప్పడం లేదని, ప్రిన్సిపాల్ తల్లిదంధ్రులపై నిర్లక్షంగా వ్యవహారిస్తున్నారని తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్దులను ఫీజు విషయంలో శిక్షింస్తున్నారి, సంబంధిత అధికారులు స్పందించి ఆర్చిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ పై తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఆర్చిడ్ ది ఇంటర్ నేషనల్ స్కూల్ వద్ద తల్లిదండ్రుల ఆందోళన

## పర్మినెంట్ అధికారి లేకపోవడంతో ఫిర్యాదిగూడలో పడకేసిన పారిశుధ్యం..




- పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో గత ఆరు నెలలుగా సానిటరీ అధికారి పోస్ట్ ఖాళీ
- కార్పోరేషన్ లో పెరిగిన దోమలు..

మేడిపల్లి, డిసెంబర్ 11 (వాయిస్ టుడే) : మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ లో పారిశుధ్యం పడకేసింది, గత 6 నెలల క్రితం కార్పోరేషన్ లో శానిటరి అధికారి సస్పెండ్ అయిన విషయం విదితమె, అప్పటి నుండి ఆ విబాగంలో శానిటరి ఇన్స్పెక్టర్ పోస్టు కాలీగా ఉండటంతో కార్పోరేషన్ లో పారిశుద్యం నివారించలేకపోవడంతో దోమలు ప్రభలి ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. ఇంచార్జ్ గా వ్యవహరించె అధికారి వివిద విభాగాలు చూసుకోవడం ఇబ్బందులు కావడంతో ప్రజలు పిర్యాదులు చేసిన పట్టించుకోలేకపోతున్నారని , త్వరగా పర్మినెంట్ శానిటరి అదికారిని నియమించి దోమల భారినుండి ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# హ్యాట్రిక్ విజయం మా బాధ్యతను పెంచింది

## రెట్టించిన ఉత్సాహంతో సేవలు అందిస్తా: పద్మారావు గౌడ్



సికింద్రాబాద్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో నిరంతరం తాను ప్రజలకు అందుబాటులో నిలిచి తన వంతు సేవలు అందించానని, సితాఫలమండీ లో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు శ్రమించానని, అందుకే ప్రజలు తనను ఆదరించారని పద్మారావు గౌడ్ అన్నారు. ఎం ఎల్ ఏ గా ఎన్నికయ్యాక తొలిసారిగా పద్మారావు గౌడ్ సోమవారం సికింద్రాబాద్ నియోజకవర్గంలో పర్యటించారు సితాఫలమండీ లోని ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ కు స్థానికులు, కార్యకర్తల నుంచి ఘన స్వాగతం లభించింది. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయ చరిత్రను తిరగరాస్తూ ఏకంగా 45 వేల ఓట్ల ఆధిక్యతను సొంతం చేసుకొని విజయాన్ని సాధించడంతో పాటు హ్యాట్రిక్ ను పొందగలిగారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయానికి చేరుకొని అభినందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడతూ ఎన్నికల సందర్భంగా తాను నిర్వహించిన పాదయాత్ర సమయంలోనే ప్రజల నుంచి సానుకూల సంకేతాలు అందాయని, భారీ మెజారిటీని ఆశించానని అన్నారు. కార్యకర్తల నిరంతర శ్రమతో తన విజయం సాధ్యపడిందని తెలిపారు. తమ ప్రభుత్వం వైదొలగడం ఆవేదనకు గురి చేస్తోందని పేర్కొన్నారు. ఎం ఎల్ ఏ గా తనకు కల్పించిన అధికారాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ లతో పాటు యువ నేత రామేశ్వర్ గౌడ్, కరాటే రాజు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిల బెట్టుకుంది

## వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ. నాయిని రాజేందర్ రెడ్డి...

హనుమకొండ, డిసెంబర్ 11, వాయిస్ టుడే ప్రతినిధి : కాంగ్రెస్ ఎన్నికల గ్యారంటి హామీల్లో భాగంగా ఈ రోజు హన్మకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ చేయూత పథకాన్ని మరియు హన్మకొండ బస్టాండ్ వద్ద మాహలక్ష్మి పథకాన్నిజెండా ఊపి బస్సు ను ప్రారంభిన వరంగల్ పశ్చిమ MLA నాయిని రాజేందర్ రెడ్డి...

ఈ సందర్భంగా నాయని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ప్రభుత్వమే వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరిస్తూ ఒకొక్క కుటుంబానికి ఏడాదికి 10 లక్షల పరిమితితో అందిస్తున్నాం

రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పోరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షలకు పెంచింది, ఈ పథకం ఈ నెల తొమ్మిది తేది నుండి అమలులోకి వచ్చిందని అన్నారు.




ఈ కార్యక్రమంలో DRDA PD శ్రీనివాస్ కుమార్, DMHO సాంబశివరావు, KMC ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ శ్రీమాన్, రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబెర్ ఈ.వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాహలక్ష్మి పథకాన్ని హన్మకొండ బస్టాండ్ వద్ద జెండా ఊపి బస్సు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిల బెట్టుకుందని అన్నారు. ఇచ్చిన మాటను నిలుపుకున్న కాంగ్రెస్ పార్టీని మహిళలు ఎప్పుడు మరవవద్దని అన్నారు.

అణా పైసా ఖర్చు లేకుండా ఆర్టిసి బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ప్రయాణించడానికి వీలు కల్పించేదిమహాలక్ష్మి పథకం అని అన్నారు. బస్ పాస్ లతో ప్రయాణించే విద్యార్థినిలకు, ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగునిలకు ఈ పథకం చాల దోహదం చేస్తోంది. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని అలాగే కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ స్కీమ్ లను వంద రోజులల్లో పూర్తి చేస్తామని అన్నారు.

అనంతరం ఎం.ఎల్.ఏ. నాయిని రాజేందర్ రెడ్డి మరియు మహిళా కార్యకర్తలతో బస్సులో కాజిపేట మరియు కాజిపేట నుండి వేయి స్థంబాల గుడి వరకు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఆర్టిసి RM శ్రీలత అధికారులు పాల్గొన్నారు.




## ఏక చక్రేశ్వర ఆలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు

వాయిస్ టుడే బోధన్ పట్టణంలో సోమవారం ఏక చక్రవేశ్వర శివాలయంలో కార్తీక మాసం పర్వదినాన ఉదయం శివాలయం భక్తులు కార్తీక మాసం సందర్భంగా చివరి సోమవారం భక్తుల సందడి ఎక్కువగా పూజలు అభిషేకాలు భక్తులు పోటెత్తారు బోధన్ మండల వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు అనంతరం అన్నదానం ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు పూజారులు ఆలయ కమిటీ చైర్మన్ భక్తులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు లిక్కర్ విక్రయం..

## చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల కేంద్రంలో నూతనంగా వెలసిన మద్యం దుకాణాల్లో అధిక ధరలకు లిక్కర్ విక్రయిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు ఆరోపించారు. ఈ విషయమై సోమవారం జడ్చర్ల ఎక్సైజ్ శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఒక్కో బాటిల్ పై ఐదు రూపాయల నుంచి 50 రూపాయల వరకు అధికంగా విక్రయిస్తున్నట్లు వారు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మద్యం కొనుగోలు చేసిన వారికి బార్కోడ్ ద్వారా బిల్లులు ఇవ్వాల్సి ఉన్నా మద్యం దుకాణాల యాజమాన్యం వీటిని ఏమాత్రం అమలు చేయడం లేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్న మద్యం దుకాణాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన యువకులు బుగ్గయ్య, ఆదిత్య, ప్రభాకర్, శేఖర్, రాము తదితరులు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సైనిక్ పూరి లోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, అభిమానులు, ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్దకు భారీగా చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ మీ అభిమానం, మీ ప్రేమ ఎల్లవేళలా ఇలాగే ఉండాలన్నారు.

## ఫ్రెండ్స్ ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ..



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 11) : దుందిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపెట్ లో ఈరోజు నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి నాన్యతమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, 22వ వార్డు ప్రెసిడెంట్ శ్రీధర్, స్థానిక నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శివేచ్ఛతోనే ఇంతటి గోశాల నిర్మాణం సాధ్యమైంది : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 11) : ఈరోజు 130-సుభాష్ నగర్ డివిజన్ శివాలయ నగర్ లోని ఉమామహేశ్వర ఆలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద కార్తీక సోమవార ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గోశాలను ఆలయ వ్యవస్థాపకులు ముద్దాపురం మదన్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద గోశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ శివేచ్ఛ లేనిదే చీమైనా కుట్టదనే నానుడిని నిజం చేస్తూ మూగజీవాలకు గూడును కల్పించాలనే సదుద్దేశంతో గోశాలను నిర్మించడం కచ్చితంగా శివెచ్ఛనేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రంగారావు, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీనారాయణ, సుభాష్, రాము, డివిజన్ కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల ముందే పురుగుల మందు తాగిన దంపతులు

**జనశక్తి మాజీ నక్సల్ నేత దంపతుల ఆత్మహత్యాయత్నం**
**ఇచిన్న భూమినీ లాక్కుంటున్నారని అధికారుల ముందే పురుగుల మందు తాగిన రైతు**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా డిసెంబర్ 11: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపురం గ్రామానికి చెందిన మల్యాల నందం,పద్మ బార్య,భర్తలు తాము సాగు చేస్తున్న భూమిని అధికారులు లాక్కుంటున్నారని వారి ముందే పురుగుల మందు తాగి ఆత్మ హత్య యత్నం చేశారు.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొండాపురం గ్రామానికి చెందిన మల్యాల నందం గతంలో జనశక్తి లో పనిచేశాడు. తర్వాతి కాలంలో పోలీసులు ముందు లొంగి పోయాడు. అప్పటి ప్రభుత్వం నందం బ్రతుకు దెరువు కోసం 1 ఒక ఎకరం 20గుంటల భూమీ నీ కొండాపురం శివారులో సర్వే నెంబర్ 116ఏ లో ఇచ్చింది. గత 10 సం" లుగా ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నాడు.అయితే గత కొన్ని రోజుల క్రితం (సర్వేయర్ కుమారు) అనే వ్యక్తి నందం వద్దకు వచ్చి తనకు 50 వేలు లంచం ఇవ్వాలని లేదంటే ఇక్కడ భూమి లేదు అంటూ రికార్డుల లో వచ్చేలా చేస్తానని బెదిరించడం జరిగిందనీ నందం బంధువులు తెలిపారు. అంత డబ్బు ఇవ్వలేనని నందం చెప్పాడని స్థానికులు తెలిపారు.నెల రోజుల తరువాత తహసిల్దార్ తో సహా ఫారెస్ట్ అధికారులు వచ్చి నందం కు సంబంధించిన భూమిని సాగు చేయవద్దు అని చెప్పి , బెదిరించి జెసిబి తో పొలం లో ,కంచే వేసే ప్రయత్నం చేశారు. దీంతో మనస్థాపానికి చెందిన నందం దంపతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశారు. వెంటనే గమనించిన స్థానికులు వారిని సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌కి పంపించారు. వారికి ఇద్దరు కూతుళ్ల ఒక కుమారుడు ఉన్నారు.



## హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయ నిర్వహణ కమిటి

### హరి హర క్షేత్రంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతములు

తొర్రూర్, డిసెంబర్ 11(వాయిస్ టుడే): తొర్రూర్ హరి హరక్షేత్రం అయ్యప్ప స్వామిదేవాలయంలో(మహబూబాబాద్ రోడ్ లో) సోమవారం రోజున ఉదయం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ దేవాలయంలో కొలువై ఉన్న సాక్షాత్తు సత్యనారాయణ స్వామి దేవాలయం ఎదుట కార్తీకమాస సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిం చామని ఆలయ నిర్వాహకులు దారం ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తిక మాసం చివరి రోజు సందర్భంగా భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో వ్రత పూజలు ఆచరించారు, మన ప్రాంతంలో ఉన్నటువంటి ఏకైక సత్యనారాయణ స్వామి ఆలయం మన తోరూరు హరి హర క్షేత్రం అయ్యప్ప దేవాలయంలోని కొలువై ఉందని, ప్రతి భక్తులు ఈ ఆలయంలో ఏ రోజైనా ఉచితంగా సత్యనారాయణ వ్రతములు చేసుకొనవచ్చున్నారు. భక్తులు, స్వాములు అయ్యప్ప స్వామి దేవాలయం దర్శనం చేసుకొని కన్నెమూల గణపతి, మాలికాపురత్తమ్మ, సుబ్రహ్మణ్యస్వామి, నాగరాజు, సత్యనారాయణ స్వామి ,రామలింగేశ్వరుడు, సరస్వతి, హనుమాన్ దేవతలను దర్శించుకోని ఆయా దేవతలఆశీస్సులు పొందాలన్నారు.



## వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూరు, డిసెంబర్ 11 ( వాయిస్ టుడే) వీఆర్ఏ జేఏసీ తొర్రూర్ డివిజన్ నాయకులు సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారి సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు.గత 5 నెలల నుండి రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలలో పని చేస్తున్న 23వేల మంది వీఆర్ఏలకు ఐ.డీ.లు లేకపోవడంతో,అలాగే జీతాలు రాక చాలా ఇబ్బందిపడుతున్నారని వాపోయారు. ఆర్థిక, మానసికంగా ఇబ్బందులతో అనేక మంది వీఆర్ఏలు మరణించారన్నారు. ఈ విషయాలన్నింటినీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ తరఫున విన్నవించాలని వారు యశస్విని రెడ్డిని కోరారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి తన వంతు సాయం చేస్తానని యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా జనరల్ సెక్రటరీ దూగుంట్ల శ్రీనివాసరావు, ఉపేంద్ర, నవీన్, మురళి, ప్రభాకర్ వీఆర్ఏలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన నాయకులు

తొర్రూర్, డిసెంబర్ 11(వాయిస్ టుడే): అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించిన మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి లను పట్టణ కేంద్రానికి చెందిన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మర్యాద పూర్వకంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రానికి చెందిన సోమ సురేందర్ రెడ్డి, రఘునాథరెడ్డి, నరేష్ రెడ్డి, విక్రమ్ రెడ్డిలు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం

### – ప్రజల నుండి వినతులు స్వీకరించిన అదనపు కమిషనర్...



వరంగల్ 11 డిసెంబర్ వాయిస్ టుడే ప్రతినిధి: గ్రేటర్ వరంగల్ ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హల్ లో నిర్వహించిన కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనీసుర్ రషీద్ తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాదికారులు పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్....09, హెల్త్ & సానిటేషన్.....06, .ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ).....06, .టౌన్ ప్లానింగ్......28, హర్టి కల్చర్....01. మొత్తం వివిధ విభాగలనుండి 50 పిర్యాదు లు వచ్చినట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.ఈ. కృష్ణారావు, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ రవీందర్,హెచ్.ఓ.రమేష్,టి.పి.ఆర్.ఓ రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు ఘనంగా ఏర్పాట్లు

### గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సమీక్షించిన మంత్రి సీతక్క




ములుగు 11 డిసెంబర్ (వాయిస్ టుడే ప్రతినిధి) 2024 ఫిబ్రవరిలో జరుగనున్న మేడారం జాతరను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని గిరిజన శాఖ మంత్రివర్యులు సీతక్కఅధికారులను ఆదేశించారు. సోమవారం నాడు హైదరాబాద్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా లో మంత్రివర్యులు ఈ మేరకు ఆదేశాలిచ్చారు.

జాతరలో పారిశుధ్యం, రహదారులు, విద్యుత్తు, తాగునీటి లభ్యత, స్నానాల ఏర్పాట్లు, భక్తుల వసతులు తదితర అంశాలవారీగా సంబంధిత అధికారులతో చర్చించి తగు ఆదేశాలిచ్చారు. ఇంత క్రితం జాతరకు రెండు నెలల ముందే జరిగిన కోయ గిరిజన ఇలవేల్పుల సమ్మేళనం ఈ సారి జాతర సమయంలోనే జరిగేటట్లు చూడాలని, తద్వారా భక్తులకు గిరిజన సాంస్కృతిక వైభవం గురించి బాగా తెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు కేంద్ర ప్రభుత్వానికి మరోసారి ప్రతిపాదనలు పంపి మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా కోసం కృషి చేద్దామని, తద్వారా రాష్ట్ర బడ్జెట్ కు కేంద్ర నిధులు తోడై జాతరను మరింత ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. వచ్చే వారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ అధికారులు అందరితో సమీక్ష నిర్వహించి జాతర పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ తన తల్లివంటిదని, ఈ శాఖ ఉద్యోగులు తనను సోదరిలా భావించి తమ సమస్యలను ఎప్పుడైనా చెప్పుకోవచ్చని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్. చొంగ్తు సమన్వయం చేయగా శాఖ అదనపు సంచాలకులు శ్రీ విట్టా సర్వేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ శ్రీ శంకర్, ట్రైకార్ జీఎం శ్రీ శంకర్, టీ ఆర్ ఐ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజుకి ఘన స్వాగతం

### డా. పెరుమాండ్ల రామకృష్ణ ఎంపి ఆస్పిరెంట్

వర్ధన్న పేట డిసెంబర్ 11 వాయిస్ టుడే ప్రతినిధి: వర్ధన్నపేట శాసన సభ్యులుగా అసెంబ్లీ లో ప్రమాణ స్వీకారం చేసిన కే ఆర్ నాగరాజు వర్ధన్న పేట కి వస్తున్న సందర్బంగా హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మరియు వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ పెరుమాండ్ల రామకృష్ణ తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అయన కు ఘన స్వాగతం పలికి విజయోత్సవ ర్యాలీనిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేగా కే ఆర్ నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నమస్కరించాడు. అనంతరం వర్ధన్నపేటలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించారు. అక్కడ ఉన్నటువంటి ప్రజలతో అయన మాట్లాడారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులూ మధు మహేష్ వెంకటయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వాన్ని ఎన్ఎస్ యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్



కరీంనగర్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే): ఎన్ఎస్ యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మరియు అతని సహచరులతో కలిసి కరీంనగర్ వెళు న్న సమయంలో హుజురాబాద్ నుండి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఒక లారీ అతివేగంతో వచ్చి ట్రాలీ ను ఢీకొనడం జరిగింది ట్రాలీ రోడ్డు కిందికి దూసుకుపోవడంతో అక్కడే ఉన్న ఇద్దరు వ్యక్తులను ఢీకొని గుంజుకుపోయి చెట్టుకు తగిలింది వాళ్లు ట్రాలీకి మరియు చెట్టుకు మధ్యలో ఇరుక్కున్నారు మరియు ట్రాలీలో ఉన్న వ్యక్తులకు స్వల్ప గాయాలు జరిగాయి. అక్కడే ఉన్న ఇమ్రాన్ మనసు చలించిపోయి హుటాహుటిన వాళ్ళ సహచరులతో ఆ చెట్టును మొత్తం విరిచేసి వారిని బయటకు తీసి వారికి తలకు మరియు ఒంటినిండా గాయాలు జరగడం వల్ల వెంటనే తన వాహనంలోని ఫస్ట్ ఎయిడ్ కిట్టును తీసి ఫస్ట్ ఎయిడ్ చేసి అనంతరం 108 కి ఫోన్ చేసి రప్పించి వారిని అందులో ఎక్కించి కరీంనగర్ పంపించారు. ట్రాలీలో ఉన్న వ్యక్తులకు స్వల్ప గాయాలు అవడం తో తన వాహనంలో ఎక్కించుకొని కరీంనగర్ తీసుకువెళ్లి హాస్పిటల్ లో వారి చికిత్స అయ్యేవరకు ఉండి ఎవరికి ఎలాంటి ప్రాణహానిలేదని నిర్ధారణ అయిన తర్వాత ఊపిరి పీల్చుకొని వారికి ఇంకా ఏమైనా సహాయం కావాలంటే తన నెంబర్ ఇచ్చి ఫోన్ చేయాలని చెప్పి తన సహచరులతో వెళ్ళారు. తదుపరి ఇమ్రాన్ మాట్లాడుతూ ఎలాంటి ప్రజాసేవకైనా తన వంతు కృషి చేస్తానని అన్నారు.


## వెల్గటూర్ ఎంపిపి కూన మల్ల లక్ష్మి పై అవిశ్వాసం




జగిత్యాల జిల్లా బ్యూరో (డిసెంబర్ 11,23)వాయిస్ టుడే:వెల్గటూర్ ఎంపిపి కూన మల్ల లక్ష్మి పై అవిశ్వాసం ప్రకటించడం జరిగింది.వెల్గటూర్ మండలం లోని 15 మంది ఎంపిటిసి ల్లో అవిశ్వాసానికి 10 ఎంపిటిసి ల మద్దతు తెలిపారు.జగిత్యాల ఆర్డీవో ఆఫీస్ లో ఎంపిటిసి లు అవిశ్వాస తీర్మాన పత్రం సమర్పించినారు.

## ఆర్టికల్ 370 పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 11 (వాయిస్ టుడే): ఆర్టికల్ 370 పై సుప్రీంకోర్టు సంచలన తీర్పుపట్ల బిజెపి కరీంనగర్ జిల్లా పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ జమ్ము-కాశ్మీర్ పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయన్నారు. జమ్మూ కాశ్మీర్ విషయంలో నాటి కాంగ్రెస్ చేసిన తప్పిదాలను నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సరిచేసిందని, జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమేనన్నారు. భారతదేశంలో జమ్మూ కాశ్మీర్ కూడా అంతర్భాగమేనని, దేశంలో రెండు రాజ్యాంగ విధానాలు అమలయ్యేలా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 370 ఆర్టికల్ ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. జమ్మూ కాశ్మీర్లోని స్వార్థ అవకాశవాద ,రాజకీయ పార్టీలు కేంద్ర నిర్ణయాన్ని సవాల్ చేస్తూ గుప్కార్ అలయన్స్ పేరుతో సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయన్నారు. పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం,భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం విచారణచేపట్టిందన్నారు. సుదీర్ఘంగా విచారణ జరిపిన ధర్మాసనం,2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు చేస్తూ పార్లమెంట్ తీసుకున్న నిర్ణయం సబ బేనని, ఇందులో జోక్యం చేసుకోలేమనితీర్పునీవ్వడం హర్షనీయమన్నారు. జమ్ము కాశ్మీర్ లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, తీవ్రవాదాన్ని ఇన్నేళ్లుగా అక్కడి కొన్నిరాజకీయ పార్టీలు పెంచి పోషించాయన్నారు. ఆర్టికల్ 370 రద్దుతో అక్కడ ఉనికి కోల్పోయిన రాజకీయ పార్టీలు , అలయన్స్ గా ఏర్పడి సుప్రీంకోర్టులో కేసు వేసిన వారందరికీ నేడు చెంపపెట్టు లాంటి తీర్పు వచ్చిందన్నారు. జమ్మూ కాశ్మీర్ విషయంలో నాటి కాంగ్రెస్ చేసిన తప్పిదాలను నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సరిచేసిందని, జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమేనన్నారు.

# ఓటరు నమోదుకు మరో అవకాశం

**ఈ నెల 20 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**జనవరి 6న ముసాయిదా**

**ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రకటన**

**పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈసీ చర్యలు**



కరీంనగర్ డిసెంబర్ 11(వాయిస్ టుడే)కరీంనగర్ : ఓటరుగా నమోదు చేసుకునేందుకు మరో అవకాశం వచ్చింది. గ్రామ పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికలుండటంతో ఎన్నికల సంఘం సదరు ప్రక్రియకు కసరత్తు చేస్తోంది. ఏటా ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ ప్రకటిస్తోంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలుమార్లు అవకాశమిచ్చింది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి, అక్టోబర్లో తుది జాబితా ప్రకటించగా నవంబర్ రెండో వారంలో అనుసంధాన జాబితా ఇచ్చింది. దాని ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించింది.

### జనవరి 5 వరకు గడువు

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20 నుంచి ఓటరు జాబితా సవరణ చేపట్టనున్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్వో) మళ్లీ ఇంటింటికీ తిరిగి కొత్త దరఖాస్తులతోపాటు మార్పులు, సవరణలుంటే వివరాలు సేకరిస్తారు. ఈ ప్రక్రియ 2024 జనవరి 5 వరకు చేపట్టనున్నారు. అదే నెల 6న ముసాయిదా జాబితా ప్రకటిస్తారు. 22 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. బీ ఎల్వోలు మరోసారి సర్వే చేపట్టి, పరిష్కరిస్తారు. 2024 ఫిబ్రవరి 2న జాబితా పరిశీలించి, అదే నెల 8న తుది ఓటరు జాబితా ప్రకటిస్తారు.

### వచ్చే నెల ఒకటి ప్రామాణికం

జాబితాలో పేరు లేనివారు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండినవారు అర్హులని ఎన్నికల సంఘం పేర్కొంది. సీఈవో వెబ్సైట్లో గానీ స్థానికంగా ఉండే బీఎల్వో వద్ద గానీ ఫాం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఫిబ్రవరిలో ఇచ్చే తుది జాబితాలో పేరుంటే లోక్ సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.

### ప్రత్యేక క్యాంపెయిన్

పోలింగ్ బూత్ స్థాయిలో ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. శని, ఆదివారాలు ప్రత్యేకంగా కార్యక్రమం జరగనుండగా ఎన్నికల సంఘం త్వరలోనే తేదీలను ప్రకటించనుందని అధికారులు చెబుతున్నారు. స్థానికంగా ఉండేవారు కొత్తగా నమోదుతోపాటు మార్పులు, చేర్పులు, తొలగింపు కోసం అర్జీలను బీఎల్వోలకు అందించాల్సి ఉంటుంది.

### నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

కరీంనగర్ లో 3,55,054, చొప్పదండిలో 2,32,990, మానకొండూరులో 2,21,613, హుజూరాబాద్‌లో 2,49,558, హుస్నాబాద్ 2,42,177, జగిత్యాలలో 2,31,468, కోరుట్లలో 2,40,855, ధర్మపురిలో 2,26,880, పెద్దపల్లిలో 2,54,266, రామగుండం 2,21,019, మంథనిలో 2,36,442, సిరిసిల్లలో 2,44,426, వేములవాడలో 2,22,251 మంది ఓటర్లు ఉన్నారు.

# బొమ్మ వెంకన్న సేవలు మరవలేనివి

**బొమ్మ వెంకన్న ఆశయలు కొనసాగిస్తాం**

**ఘనంగా బొమ్మ వెంకన్న 82వ జయంతి వేడుకలు**

**తెలంగాణరాష్ట్ర మున్నూరుకాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లహరిశంకర్**



కరీంనగర్ డిసెంబర్ 11(వాయిస్ టుడే)మాజీ ఎమ్మెల్యే దివంగత బొమ్మ వెంకటేశ్వర్లు(వెంకన్న) సేవలు మరవలేనివని తెలంగాణరాష్ట్ర మున్నూరుకాపురాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లహరిశంకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం బొమ్మకల్ వసతి గృహంలో బొమ్మ వెంకటేశ్వర్లు 82వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బొమ్మ వెంకన్న విగ్రహనికి చల్లహరిశంకర్ తో పాటు జిల్లా మున్నూరుకాపు సంఘం గౌరవ అధ్యక్షులు గంగుల సుధాకర్, ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, ట్రస్టు చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి .హాస్టల్ ఇంచార్జీ మప్పిడి బాలకృష్ణ, పసుల్ల మైపాల్, జిల్లా సమన్వయకర్త సత్తినేని శ్రీనివాస్ లు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్లహరిశంకర్ మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐక్యతతో ముందుకు సాగితే సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుతారని బొమ్మ వెంకన్న అనాడే చెప్పారన్నారు. మున్నూరుకాపులకు ఐకాన్ బొమ్మ వేంకటేశ్వర్లు అని వారి ఆశయ సాధనలో ముందుకు సాగలన్నారు. మున్నూరుకాపుల బిడ్డలు చదువుతోనే అన్ని రంగాల్లో ఎదుగుతారిని ఆలోచించారని తెలిపారు. పేద విద్యార్థులకు వసతి గృహా ఏర్పాటుతో ఉన్నత చదువులు అభ్యసించాలని బొమ్మకల్ మూడున్నర ఎకరాల స్థలం లో వసతిగృహాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు బంగారు బాటులు వేశారని కొనియాడారు. ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలన్న ఆయన ఆశయ సాధన మేరకు మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బొమ్మకల్ వసతి గృహా సముదాయంలో రూ. రెండున్నరకోట్ల తో కళ్యాణమండపం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థి వసతి గృహాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవిందర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యేగా ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. మున్నూరు కాపుల ఐక్యతకు పెద్ద పీట వేశారని కొనియాడారు. బొమ్మ వెంకన్న ఆయశసాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస పటేల్, ప్రధాన కార్యదర్శి సూదుల వెంకటరమణ పటేల్ రాచమల్ల నుగుణాకర్ పటేల్, సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు నగర, డివిజన్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తిపై కేసు నమోదు

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు :ఎస్సై డి.సుధాకర్**



ఇల్లంతకుంట, డిసెంబర్ 11,(వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ముస్కనిపేట రోడ్డులో సోమవారం రోజున ఇల్లంతకుంట ఎస్సై డి.సుధాకర్ వాహనాల తనిఖీలు చేపట్టగా మద్యం సేవించి వాహనాలు నడిపిన ముస్కనిపేట కు చెందిన ఒరగంటి రాజేశం పై,చౌదరం గ్రామానికి చెందిన కేసు నమోదు చేయడం జరిగిందని,అలాగే రోడ్లపై సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 31 వాహనాల పైన రూ 4180/- జరిమానా విధించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితె కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన చోటే నేరాలు ఎక్కువ జరుగుతున్నాయని తద్వారా సమాజానికి కీడు జరుగుతుందని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై కోరారు.వాహనాల తనిఖీలలో ఏఎస్సై లు సంజీవరావు, మోతిరాం, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుల్ లు కుంట.శ్రీనివాస్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## కాలువల పూడికతీత కమిటీ చైర్మన్‌గా ఒగ్గు బాలరాజు యాదవ్



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా డిసెంబర్ 11:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రజల ఆయకట్టు వరప్రదాయిని సింగ సముద్రంకు సంబంధించి ఎల్లారెడ్డిపేటలో గల సింగ సముద్రం కనెక్టింగ్ కాలువల పూడికతీత పనుల కమిటీ చైర్మన్‌గా ఎల్లారెడ్డి పేట మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ ను స్థానిక సర్పంచ్ నెవూరి వెంకట్ రెడ్డి నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఒగ్గు బాలరాజు యాదవ్ మాట్లాడుతూ సింగ సముద్రం కనెక్టింగ్ కాలువల ను ఉపాధి హామీ కూలీల ద్వారా తీపించడం జరుగుతుందని అన్నారు. కాలువ పూడిక తీత విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే తన ఫోన్ నంబర్ 9059519691కు ఫోన్ చేయాలని ఒగ్గు బాలరాజు యాదవ్ కోరారు. ఉపాధి కూలీలు ఎక్కువ మొత్తంలో కాలువల పూడిక తీత కు రావాలని సకాలంలో నీటిని సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి సహకారంతో తొందరలోనే విడుదల చేసుకోవడానికి ప్రతి ఒక్క రైతు సహకరించాలని ఒగ్గు బాలరాజు యాదవ్ కోరారు.



## ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కార మార్గం చూపాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

జగిత్యాల జిల్లా బ్యూరో (డిసెంబర్ 11,23)వాయిస్ టుడే :ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు ప్రజావాణి ఇన్నిరోజులు నిర్వహించబడలేదని, ఎన్నికలు పూర్తి అయినందున ప్రజావాణి నిర్వస్తున్నామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 25 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శీతాకాలంలో వచ్చే చల్లని తరంగాల దృష్ట్యా వెల్ఫేర్ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



జగిత్యాల జిల్లా బ్యూరో (డిసెంబర్ 11,23)వాయిస్ టుడే :శీతాకాలంలో వచ్చే చల్లని ఈదురుగాలులను దృష్టిలో ఉంచుకొని వెల్ఫేర్ హాస్టళ్ళలో ఉండే విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శీతాకాలం లో వచ్చే కోల్డ్ వేవ్ పై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్ఫేర్ హాస్టల్ లో ఉండే పిల్లలకు చల్లని నీరు కు బదులు వేడి నీటిని ఇవ్వాలని, అలాగే బ్లాంకెట్లు, దుప్పట్లు, స్వెటర్లు ఉన్నాయో లేదో నిర్ధారించుకొని ఒకవేళ లేనట్లయితే వెంటనే పంపిణి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏ ఏ వెల్ఫేర్ హాస్టళ్ళలో ఇప్పటివరకు ఎంతమంది పిల్లలకు పంపిణి చేయడం జరిగింది, ఇంకా ఎంతమందికి చేయాల్సి ఉందని, అలాగే కిటికీలు సరిగా ఉన్నాయా లేదా, విరిగిపోయి ఉన్నాయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ళలో ఉండే పిల్లల అవసరాలు తెలుసుకునేందుకు వీలుగా అధికారులను కేటాయించాలని, వారు ఒకరోజు రాత్రి పిల్లలతో పాటు హాస్టల్ లో ఉండి పిల్లలకు కావలసిన వసతులు తెలుసుకొని వాటిని కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.అదే విధంగా ప్రతీ పిల్లల దగ్గర బ్లాంకెట్లు, దుప్పట్లు, స్వెటర్లు ఉన్నాయో తెలుసుకునేందుకు వీలుగా ఉదయం 8 గంటల లోపు వెళ్లి చెక్ చేయాలని, అలాగే వారు ఏమి తింటున్నారు, ఆహారం నాణ్యతను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. వెల్ఫేర్ స్కూల్స్ లో చదివే పిల్లలు కొందరు మధ్యాహ్నం బయటకు వచ్చేస్తున్నారని, ఎందుకు వస్తున్నారు? వారికీ ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా? లేదా చదువు సమస్య ఉన్నదా? ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బయోమెట్రిక్ విధానం ఉదయం మాత్రమే కాకుండా మధ్యాహ్నం కూడా ఏర్పాటు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మినట్ టు మినట్ తమకు అప్ డేట్ రావాలని, బడ్జెట్ కి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉండే తమను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, మధు, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వైద్య సిబ్బందిపై ఎంపిపి ఆగ్రహం

**వైద్య సిబ్బంది విధులకు సమయ పాలన పాటించాలి: ఎంపిపి ఊట్కూరు వెంకటరమణారెడ్డి**

ఇల్లంతకుంట డిసెంబర్ 11.(వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య అరోగ్య కేంద్ర సిబ్బంది పై ఇల్లంతకుంట ఎంపిపి వుట్కూరి వెంకటరమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం రోజున ఎంపిపి ఊట్కూరు వెంకటరమణారెడ్డి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించగా సిబ్బంది విధులకు సమయ పాలన పాటించకపోవడం, సిబ్బంది తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు సకాలంలో హాజరు కానట్లయితే చర్యలు తప్పవన్నారు. మెరుగైన వైద్యం కోసం అందుబాటులో వుండాలని సూచించారు. ఓపి రిజిష్టర్ ను పరిశీలించారు, వైద్య సిబ్బంది విధులకు సమయ పాలన పాటించాలి అన్నారు.



## పొన్నంకి స్వాగతం పలికిన భీమదేవరపల్లి కాంగ్రెస్ నాయకులు

భీమదేవరపల్లి డిసెంబర్ 10 వాయిస్ టుడే : హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మరియు బీసీ సంక్షేమ శాఖ శాఖ మంత్రిగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారి హుస్నాబాద్ కి విచ్చేసిన పొన్నం ప్రభాకర్ కి భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం మండల నాయకులు శాలువా కప్పి సన్మానించారు మీరు మంత్రిగా రావడం మా హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలకు చాలా ఆనందంగా ఉంది అని భీమదేవరపల్లి మండల నాయకులు అన్నారు నా గెలుపు సహకరించిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరీ కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని,నేనే స్వయంగా ప్రతి గడప గడపకు వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో ప్రతి పేదవారికి అందేలా చూస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మడిపల్లి సదానందం, తాళ్లపల్లి సదానందం, మారుపాడు శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల కుమారస్వామి, మాచర్ల కుమారస్వామి, తాళ్లపల్లి భాస్కర్, తాళ్లపల్లి తిరుపతి, పచునూరి కరుణాకర్, చాగంటి వెంకటేష్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఇటలీ దంపతులకు 'శిశు గృహ' బాలుని దత్తత

కరీంనగర్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే): ఇటలీకి చెందిన పిల్లలు లేని దంపతులకు కరీంనగర్ లోని శిశు గృహలో పెరుగుతున్న బాలుడిని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమక్షంలో సోమవారం దత్తతకు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకున్న దంపతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఇంతకుముందే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దత్తత తల్లిదండ్రుల వృత్తి వివరాలు, ఆర్థిక పరిస్థితి, నివాస వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దత్తత స్వీకరించిన బాబు యొక్క భవిష్యత్తుకు తీసుకోబోయే చర్యల గురించి వారితో మాట్లాడారు. ఇటలీ దేశంలో అందించే విద్య, ఆరోగ్యం సౌకర్యాలను దత్తత తల్లిదండ్రులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దత్తత ఉత్తరులను ఇటలీ దంపతులకు అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా జారీ అయిన బాబు జనన ధ్రువపత్రం కూడా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఏం.సరస్వతి మాట్లాడుతూ సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ నియమాల ప్రకారం ఇటలీ దంపతులకు కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న ఆరు సంవత్సరాల బాబును దత్తతకు ఇచ్చామని తెలిపారు. బాబు తల్లిదండ్రులతో ఇటలీ వెళ్ళేందుకుగాను సికింద్రాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయం నుండి పాస్ పోర్టు కూడా ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లలితాదేవి, మార్కెటింగ్ డిడి పద్మావతి, డిసిపిఓ శాంత, ఐసిపిఎస్ సిబ్బంది తిరుపతి, తేజస్వి పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, డిసెంబర్ 11 (వాయిస్ టుడే): ప్రజావాణి కార్యక్రమం ద్వారా 123 ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 123 ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ వారి సమస్యలను గురించి తెలుసుకుంటు సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులపై సకాలంలో చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలొ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డిఓ కె. మహేశ్వర్, కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 12 డిసెంబరు, 2023

# బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం ఇప్పుడు మనం ఓడిపోవొచ్చు కానీ మళ్ళీ తిరిగి గెలుస్తాము**

**మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**(వాయిస్ టుడే ప్రతినిధి- హుజూర్ నగర్)**

మంచిగా పని చేద్దాం ప్రజలకు దగ్గర అవుదాం ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కుందాం ఎవరు కూడా అధైర్య పడవద్దు పదవులు ఉన్నా లేకున్నా మీకు అండగా ఉంటా గెలిచినా ఓడినా ప్రజల కోసం పని చేస్తూనే ఉంటాను కార్యకర్తలు అంతా ధైర్యంగా ఉండండి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవ్వరు నిరాశపడాల్సిన పని లేదు ప్రాణం ఉన్నంతవరకు ప్రజల పక్షాన పోరాడుతా అధైర్య పడవద్దు అండగా ఉంటాను గెలిస్తే పొంగేది లేదు.. ఓడితే కుంగేది లేదు. మీ మధ్యనే ఉంటాను మీ కోసమే పని చేస్తాను రాజకీయంలో గెలుపు ఓటములు సహజం కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు. అధికారంలో ఉన్నోడి దగ్గరికి ఎవరైనా వస్తారు అధికారం కోల్పోయిన వ్యక్తి దగ్గరికి వచ్చే వారికి ఓ రేంజ్ గుర్తింపు ఉంటది హుజుర్ నగర్ లోనే ఉంటాను ఎక్కడికి వెళ్లను ప్రజా సేవ కోసం రాజకీయాలకు వచ్చాను ప్రజల సంక్షేమం కోసం పని చేస్తాను.

హుజుర్ నగర్ పట్టణం లోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు అనంతరం ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ రాజకీయంలో గెలుపు ఓటములు సహజం నా ప్రాణమున్నంత వరకు ప్రజల పక్షాన నిలబడుతానని అన్నారు.ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చాను వారిని కాపాడడంలో ముందుంటానని పేర్కొన్నారు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తూ అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం



కొనసాగిస్తానని స్పష్టం చేశారు బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి నాయకుడికి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దు అధైర్యపడొద్దు అని అందరికీ అండగా ఉంటాను అని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలని పేర్కొన్నారు హుజుర్ నగర్ లోనే ఉంటానని పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని తెలిపారు గెలిచిన వారికి కొంత సమయం ఇద్దామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో హామీలను నెరవేర్చి ప్రజలను సంతోషపెట్టాలని కోరారు హుజుర్ నగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు,సాగునీటి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని మున్సిపాలిటీలో గ్రామాల్లో కూడా కొన్ని నిధులు ఉన్నాయి వాటిని పూర్తి చేయాలని ప్రజల మన్నలను పొందాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీ లోని అంతర్గత కొట్లాటలని ఏవిధంగా ఎదుర్కొని ఐదు ఏండ్లు పాలన ఏ విధంగా కొనసాగిస్తుందో చూడాలి అన్నారు కాంగ్రెస్ పాలన ఏమి మార్పు తెస్తుందో ఇంకొద్ది రోజులు చూస్తే అందరికి అర్థం అవుతుంది గతంలో బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలని విస్మరించింది అన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వాళ్ళు ఇచ్చిన మేనిఫెస్టో ఆరు గ్యారంటీలతో పాటు రెండు లక్షల రైతు ఋణమాఫీ తో పాటు, SC/ST డిక్లరేషన్ BC డిక్లరేషన్ యూత్ డిక్లరేషన్ మైనారిటీ డిక్లరేషన్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందో లేక నమ్మి ఓటు వేసిన ప్రజలని మోసం చేస్తుందో లేదో వేచి చూడాలి అన్నారు రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర హోదాలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించి ఎన్నికలలో భవిష్యత్తు లో మరింత బలంగా శక్తివంతముగా అధికారంలోకి వస్తుంది అని గెలుస్తామని అన్నారు ఎప్పటిలాగానే ఎల్లప్పుడూ మీ మధ్యలోనే ఉంటా హుజుర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటా అని అన్నారు ఈ జీవితం ప్రజా సేవకి అంకితం హుజుర్ నగర్ నియోజకవర్గం ప్రజలు 4సంవత్సరాల కాలం పాటు సేవ చేయడానికి అవకాశం ఇచ్చారు ఈ నాలుగేళ్ళ కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాము అభివృద్ధి మీ కళ్ళ ముందు ఉంది పార్టీ నాయకులకు కార్యకర్తలకుఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను ఏ కష్టం వచ్చిన మీకు 24 గంటలు అందుబాటులో ఉంటాను అని హుజుర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నాయకులు కార్యకర్తలకు బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని BRS పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు జిల్లానియోజకవర్గ స్థాయి మండల పట్టణ మరియు గ్రామ స్థాయి ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పొన్నంను కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు

భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 11 : తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సోమవారం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం నాయకులు కలిశారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఆధ్వర్యంలో నాయకులు పుష్పగుచ్ఛం తో పొన్నంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే 6 గ్యారంటీల్లో రెండిటిని అమలు చేశారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ 10 లక్షలు పెంచడం పట్ల నిరుపేదలకు లబ్ధి చేకూరాలని, కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు సమన్యాయం చేకూర్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మాడుగుల సంపత్ కుమార్, శ్రీపతి సంపత్ కుమార్, మందసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి బడి బయట పిల్లల సర్వే

భీమదేవరపల్లివాయిస్ టుడే డిసెంబర్ 11: సమగ్ర శిక్ష అభియాన్ ఆదేశానుసారం ఈ నెల 11 నుండి జనవరి 10 వరకు మండలంలో బడి బయట విద్యార్థుల గుర్తింపునకు విద్యాశాఖ సర్వే నిర్వహించనున్నట్లు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మాడుగుల హిమాసాగర్ తెలిపారు. ఈ సర్వేలో భాగంగా మండలంలోని ముత్తారం గ్రామంలో ఇంటింటికి తిరిగి పాఠశాలలకు రాని విద్యార్థుల వివరాలు సేకరించనున్నట్లు పేర్కొన్నారు.6 నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న బాల బాలికలందరూ ఆయా పాఠశాలల్లో పేర్లు నమోదై విద్యనభ్యసిస్తూ ఉండాలని, లేనిచో వారిని బడి బయట విద్యార్థులుగా అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్స్ గా ప్రబంధు పోర్టల్ లో నమోదు చేసున్నట్లు తెలిపారు. బడి బయట విద్యార్థులను గుర్తించాక వారికి వయసుకు తగిన తరగతిలో ప్రవేశాలు కల్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రియదర్శిని, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధుడి అదృశ్యం



భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 11: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు గ్రామానికి చెందిన వృద్ధుడు అదృశ్యమైనట్లు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. మండలంలోని కొప్పూరు గ్రామానికి చెందిన కొమ్ముల గౌశయ్య (75) గత నెల 28 న వరంగల్ పెళ్లికి వెళ్లి కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గౌషయ్యకు కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తొమ్మిది రోజులు దాటినప్పటికీ తిరిగి ఇంటికి రాకపోవడంతో అతని కుమారుడు కొమ్ముల అనిల్ కుమార్ ఈనెల 6 న మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఆచూకీ తెలిసినవారు కొమ్ముల అనిల్ కుమార్ సెల్ 9989769781 నంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.



## ఖనిలో ప్రజా దర్బార్: ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్...!

పెద్దపల్లి జిల్లా: డిసెంబర్. 12 (వాయిస్ టుడే) గోదావరిఖని. సింగరేణి కార్మికుల శ్రమను గుర్తించాలని అసెంబ్లీకి సింగరేణి దుస్తులతో వెళ్ళా... అత్యధిక మెజారిటీతో గెలిపించిన కార్మికులకు శిరస్సు వంచి నమస్సుమాంజలులు తెలియజేస్తున్ననని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చిన మీ ఇంటి బిడ్డగా ఆదుకుంటా అండగా నిలబడతాని అన్నారు.

సింగరేణిలో అవినీతికి తావు లేకుండా ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. అధికారులు కూడా ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమం ఉత్పత్తిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని, గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో జరుగుతున్న అరాచకాలు, సింగరేణి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేకంగా మహిళ కార్మికులకు ప్రత్యేక వసతులు కల్పిస్తానని అవినీతికి తావులేని పరిపాలన అందించేందుకు పోరాటా లకు కూడా వెనుకాడనని కార్మికుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తానని అందుకు అధికారులు సహకరించాలని సూచించారు. కార్మికులకు ఎలాంటి కష్టం రాకుండా ఎలాంటి సమస్య ఎదురైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని క్యాంపు కార్యాలయం ప్రారంభానికి ఈ ప్రాంత ప్రజలందరిని పిలుస్తానని సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ప్రజా దర్బార్ కూడా ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అఖండ మెజారిటీ అందించిన కార్మికరణలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పోరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గోన్నారు.

## ఎండి వీసీ సజ్జన్నార్‌కు ట్విట్టర్లో బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ**



మునగాల డిసెంబర్ 11 (వాయిస్ టుడే) మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి కోదాడ డిపో నుంచి కట్టకొమ్ముగూడెం నరసింహపురం, ఆర్లగూడెం, కొండాపురం నుంచి బేతవోలు వరకు బస్ సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ టిఎస్ఆర్టిసి ఎండి వీసీ సజ్జన్నార్ కు ట్విట్టర్లో వినతి చేశారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక నిత్యం ఎంతోమంది విద్యార్థులు రైతులు సామాన్య మధ్యతరగతి మహిళలు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన నేపథ్యంలో. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలు బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో. అలాగే మండల జిల్లా హెడ్ కోటర్. రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు వివిధ పనుల నిమిత్తం వెళ్లాలన్న కనీస బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ రూట్లో బస్సు సౌకర్యం కల్పించి.ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని ఆర్టిసి ఎండి వీసీ సజ్జన్నార్ కు. ట్విట్టర్ ద్వారా సందేశం పంపినట్లు సత్యనారాయణ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి. ఆయారూట్లలో బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

## తెలంగాణ సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీ ఎన్నిక

మునగాల, డిసెంబర్ 11(వాయిస్ టుడే )మునగాల మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం గ్రామ కమిటీని జిల్లా ఉపాధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులుగా పల్లె రాంరెడ్డి, ఉపాధ్యక్షులు గరిడేపల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శి కొలుకులపల్లి సంజీవరావు, సహాయ కార్యదర్శి దాసరి వీరయ్య, కోశాధికారి అన్నెపెడ వీరారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోపిరెడ్డి ధనమ్మలను ఎంపిక చేశారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, కనిపెంచిన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదని వారి బాధ్యత తీసుకొని పిల్లలకు చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని, ఆస్తిపాస్తులు గల వయాధికులను వారి పిల్లలు ఆస్తులు లాక్కొని వీధుల్లోకి గెంటుతున్నారని, వారికి సరైన వైద్యం అందించక హింసిస్తున్నారని, వారికి మనోధైర్యాన్ని కలగజేసి వేధింపులకు గురి చేసే పిల్లలపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల రుక్మారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై మనస్థాపంతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

బిక్కనూర్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే) మండల కేంద్రానికి చెందిన బత్తిని వెంకటేష్ (26) అనే వ్యక్తి తన తల్లితో చిన్నచిన్న తగాదాలకు మనస్థాపం చెంది సోమవారం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్యాండ్ కొడుతూ జీవనం సాగించే వెంకటేష్ తన భార్య రెండవ కాన్పు కోసం పుట్టింటికి వెళ్ళగా, కుటుంబ పోషణ విషయంలో తల్లితో తరచూ గొడవ పడుతూ జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న కృతుని భార్య తిరుమల స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా, శవాన్ని పంచానామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. బాగా మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## మార్కెట్ యార్డ్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

బిక్కనూర్, డిసెంబర్ 12 (వాయిస్ టుడే) బిక్కనూర్ మార్కెట్ యార్డులో మౌలిక వసతులు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లూరి హనుమంత రెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ లో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు 45 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు .వాటితో షట్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మార్కెట్ యార్డ్ ప్రాంతంలో బోరు మోటర్ ఏర్పాటు చేసేందుకు సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు కార్యాలయం భవనం శిథిలావస్థలో ఉన్నందున మరమ్మతులు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తునికి వేణు, బాలగోని రాజ గౌడ్, బుర్రి గోపాల్, వంగ లలిత, డాక్టర్ సత్యనారాయణ, సర్దార్ ఖాన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## పకడ్బందీ ఓటరు జాబితా రూపొందించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా డిసెంబర్ 11:ఓటరు జాబితా సవరణ-2024లో భాగంగా జిల్లాలలో పకడ్బందీ ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ 2024లో భాగంగా ఆయా జిల్లాలలో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకుగాను ఫారం 6 ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని తెలిపారు. సవరణలు, మార్పుల కొరకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, మరణించిన వారి వివరాలు తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీచేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా రూపొందించడంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.

## అజాత శత్రువు మన బొమ్మ వెంకన్న

స్వర్గీయ ఇందుర్తి మాజీ శాసన సభ్యులు బొమ్మ వెంకటేశ్వర్లు(వెంకన్న) 82 వ జయంతి వేడుకలు ఈరోజు సైదాపూర్ మండల కేంద్రంలో బొమ్మ వెంకన్న చిత్రపటానికి పార్టీల అతీతంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఇ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిమానులు మాడెపు రాహుల్, పెరమండ్ల భరత్వాజ్, వోడ్నాల రఘువరన్, బెల్లం రామస్వామి,బొనగిరి అనిల్, వేముల సురేష్, ముజ్జిగ సాగర్, మద్దెల నిఖిల్, బొనగిరి సందీప్, ఏర్రల సుధాకర్,వెన్నమల్ల పృధ్వీరాజ్, దొంత సురేష్, మద్ది పవన్, మునిపాల అశోక్,వెన్నం రంజిత్, తీకుంట్ల రాంకుమార్, మద్ది సాయి, అరిఫ్, సలీమ్, బోల్ల శ్రీకాంత్, సప్తగిరి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు



# నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం




### ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేటలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ మిమ్మల్ని అందరిని ఆత్మీయంగా పలకరించడం కోసమే ఈ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో నాకోసం రాత్రింబగళ్లు కష్టపడి పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నా కృతజ్ఞతలు. ఎన్నికల్లో మనం గెలవలేదని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు.ఉన్న పథకాల కంటే, కొత్త పథకాలు, గ్యారంటీలు గొప్పగా ఉంటాయని చేసిన ప్రచారమో లేక దుష్ప్రచార%శీ% వల్ల ఈసారి మనకు అవకాశం రాలేదు.అయిన మనకు పోరాటాలు, గెలుపు ఓటమిలు కొత్తేమీ కాదు.గత 2018 ఎన్నికల్లో కేసీఆర్ ఆశీస్సులతో, మీ అందరి దీవెనలతో ఒక్కసారి గెలిచి అనేక నిధులు తెచ్చా..మీ బిడ్డగా, మీలో ఒకడిగా నేను పడ్డ కష్టం ఏంటో, నేను తీసుకువచ్చిన పథకాలు ఏంటో మీ అందరికి తెలుసు. కేసీఆర్ ని ఒప్పించి, మెప్పించి ప్రత్యేకంగా నర్సంపేట నియోజకవర్గ రైతుల కొరకు 50 శాతం సబ్సిడీ కింద వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రూ. 75 కోట్ల నిధులను రాజకీయాలకతీతంగాతీసుకొచ్చిన నికార్సైన నాయకుడిని నేను. నేను తెచ్చినవన్నీ దొంగ జీవోలని మీ స్వంత మండలమైన చెన్నరావుపేట కాంగ్రెస్ పార్టీతో నాపై కేసు పెట్టించావు.

ఇంత దిగజారుడు రాజకీయాలు కొత్త ఎమ్మెల్యే తగవు. ఇలాంటి బుద్ధిలేని నాయకులను కొత్త ఎమ్మెల్యే, తన వెంట తిప్పుకుని వారం రోజులకే చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ప్రభుత్వం ఎక్కడైనా దొంగ జీవోలు ఇస్తదా...?ఇప్పుడు ప్రభుత్వం మీదే కదా.నీకు దమ్మూంటే వ్యవసాయ శాఖ మంత్రి గారితో సమీక్ష పెట్టు, స్థానిక జిల్లా కలెక్టర్ తో రివ్యూ పెట్టు.దొంగ జీవో లైతే, మీ కాంగ్రెస్ పార్టీ రైతులకు లబ్ధి ఎలా జరిగింది, సబ్సిడీ ఎలా వచ్చింది.. కనీస ఇంగిత జ్ఞానం ఉండాలి కదా.మరి వాళ్లపై కూడా కేసు పెడతారా?సమీక్షించే అధికారం ఉన్నప్పటికీ ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం కొత్త ఎమ్మెల్యేకు తగదులబ్ధిపొందిన విశ్వాసం, కృతజ్ఞత లేకుండా వచ్చిన 700 కోట్ల నిధులను వెనుకకు పంపే కుట్ర చేస్తారా? మరో 20 వేల మంది రైతుల నోటి దగ్గర బువ్వను కాలరాసి ఈ పథకాన్ని ఆపాలని చూస్తున్నారు.

మీ అసమర్థతను ఈ విధంగా కనబరుస్తున్నారా?ఇది ఆగితే మాత్రం నర్సంపేట నియోజకవర్గంలో రైతు ఉద్యమాలు మొదలవుతాయి. ఒక్క ప్రాజెక్టు వెనక్కి పోయిన, ఒక్క రూపాయి ల్యాప్స్ అయిన కాంగ్రెస్ వెంట పడతాం. ప్రజాక్షేత్రంలో నిలదిస్తాం. వాళ్ల లెక్క అవినీతి, అక్రమ కాంట్రాక్టు రాజకీయాలు నాకు తెలియవు, రావు కూడా 30 ఏండ్ల నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ కూడా, ఎవరి మీద నేను తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు. నర్సంపేట శాసనసభ్యుడిగా రాష్ట్రంలో ఏక్కడా లేని పథకాలను రూపకల్పన చేసి అధికంగా రూ.700 కోట్ల నిధులు తీసుకువచ్చా.నేను తెచ్చిన పనులను పర్యవేక్షిస్తే చాలు.. మీ పదవి కాలం ముగుసిపోతుంది. నీకు చేతనైతే ఆ నిధులపై పర్యవేక్షణ చెయ్.ఏవైనా తప్పులు ఉంటే, ఎమ్మెల్యేగా ఉన్న నువ్వు అసెంబ్లీలో గొంతెత్తి ప్రశ్నించు. నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులందరికి మాటిస్తున్నాను కచ్చితంగా మళ్లీ నియోజకవర్గంలో ప్యానల్ పెడతా అత్యధిక స్థానాలను బిఆర్ఎస్ పార్టీకి తీసుకువచ్చే బాధ్యత నాదేనని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను అని అన్నారు. పై సమావేశంలో నర్సంపేట నియోజకవర్గ క్లస్టర్ బాధ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయీ అథ్లెటిక్స్ పోటీలకు మఖ్తల్ విద్యార్థి ఎంపిక

### అభినంధించిన మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ డిసెంబర్ 11 వాయిస్ టుడే ప్రతినిధి: ఈనెల 8 నుండి 9 వ తేదీ వరకు వరంగల్ జిల్లాలో జరిగిన 67 వ రాష్ట్ర స్తాయి స్కూల్ గేమ్స్ పోటీలో అండర్ 14 బాలుర విభాగంలో బసంత్ లాంగ్ జంప్ లో బంగారు పతకం,400 మీటర్లు పరుగు లో వెండి పతకం సాధించినట్లు కోచ్ జగదీశ్ తెలిపారు... పతకాలు సాధించిన బసంత్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువా కప్పి సత్కరించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మక్తల్ పట్టణంలో నిరంతరం క్రీడాకారులకు ఉచితంగా అథ్లెటిక్స్ లో శిక్షణ ఇస్తూ ఎంతోమంది క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్తాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుతున్న జగదీశ్ ను అయన ప్రత్యేకంగా అభినందిస్తూ, రాష్ట్ర స్తాయి పోటీలో బంగారు పతకం సాధించిన బసంత్ ను మెచ్చుకున్నారు. జాతీయ స్థాయి పోటీలో కూడా విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో కోచ్ జగదీశ్, హెచ్ ఎం రాములు ,కాంగ్రెస్ నాయకులు ఏ.రవికుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ పీసీసీ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి నియోజకవర్గంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ రాష్ట్రంలోని పేదలందరికీ ఉచిత కార్పొరేట్ వైద్య సాయం కోసం 10 లక్షలు,మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ పీసీసీ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ జెడ్పీటిసి సంధ్య గాని బసవయ్య, మాజీ సర్పంచి సుక్క స్వామి, భువనగిరి ఎస్సీ సెల్ లో మండల అధ్యక్షుడు ఎర్ర శ్రీరాములు, బొల్లెపల్లి అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కోట స్వామి, మాజీ మండల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్ సూపరిండెంట్ ఉపేంద్ర కలిసిన గ్రీన్ భద్రాద్రి సభ్యులు



భద్రాచలం సూపరిండెంట్ గా నూతనంగా వచ్చిన జిడుగు ఉపేంద్ర ని గ్రీన్ భద్రాద్రి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పామే జాతికి చెందిన సైకస్ మొక్కను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ గోళ్ళ భూపతి రావు మరియు కామిశెట్టి కృష్ణార్జునరావు లు సబ్ జైలర్ ఉపేంద్ర గారిని కలిసి సబ్ జైల్లో ఉన్న మొక్కలను పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సబ్ జైల్ సూపర్నెంట్ ఉపేంద్ర మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి పర్వవరణ పరిరక్షణకు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని మా వంతు సహకారం మీకు ఎప్పుడు ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే తరుచు సబ్ జైల్ గార్డెన్ ను పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇ వ్వవలదినదిగా కొరినారు.

# మతితప్పిన మాటలు మాట్లాడితే సహించేది లేదు

### ఆర్ బి ఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి



నర్సంపేట ( వాయిస్ టుడే): అభివృద్ధిపై అవగాహన లేకుండా మతితప్పిన మాటలు మాట్లాడితే సహించేది లేదని చెన్నారావుపేట మండలం రైతు బంధు సమితి కన్వీనర్ బురి తిరుపతి అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు కావాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. అసత్య ప్రచారాలు చేస్తున్న కొందరు నాయకులు గత ఐదు సంవత్సరాల పాటు మాజీ ఎమ్మెల్యే దగ్గర లబ్ధి పొందిన విషయాన్ని ప్రజలు మరిచిపోవద్దన్నారు జీవో నెంబర్ 346 లేదని రైతులకు సబ్సిడీ కింద ఎంత ప్రకారాలు అందజేయడం ఒక మోసమని చెబుతున్న కాంగ్రెస్ నాయకులకు నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు తీసుకున్న వ్యవసాయ యంత్ర పరికరాలు కనిపించట్లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై కనీస పరిజ్ఞానం లేని కొందరు వ్యక్తులు అధికారులపై ప్రభుత్వ యంత్రాంగం పై నిందలు మోపడానికి సిగ్గుందా అని అడిగారు ఇలాంటి మిడిమిడి జ్ఞానంతో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏ న్యాయం చేస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఒక వ్యక్తి గతంలో ప్రభుత్వ సబ్సిడీ కింద దళితుడి పేరు ట్రాక్టర్ తీసుకొని అతడిని అనేక ఇబ్బందులకు గురి చేసిన విషయాన్ని మండలంలోని ప్రజలు మర్చిపోలేదన్నారు. సగం ధరకే వ్యవసాయ యంత్ర పరికరాలు పొందిన రైతులలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్న విషయాన్ని మర్చిపోవద్దు అన్నారు. ప్రజలు కాంగ్రెస్కు అధికారం ఇచ్చింది మరింత అభివృద్ధి చేస్తారని తప్ప రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి కాదన్నారు. చెన్నారావుపేట మండలంలో అభివృద్ధికి తప్ప రాజకీయ కుట్రలు కుతంత్రాలకు తావు లేదన్నారు. అధికారాన్ని అభివృద్ధికి ఉపయోగించాలన్నారు. రైతులను అనేక రంగాలలో అభివృద్ధి చేసింది కేవలం కేసీఆర్ నాయకత్వంలోని విఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేసిందని కాంగ్రెస్కు అధికారం రాగానే రాజకీయ పగలు తీర్చుకోవాలని ప్రయత్నిస్తుందన్నారు. రైతులపై ప్రేమ ఉంటే తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు తమకు ఉన్న కొద్ది సమయాన్ని సామాజిక అభివృద్ధికి ఉపయోగించాలని లేదంటే ప్రజలు క్షమించాలని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన వరికి 500 రూపాయల బోనస్, రైతు బంధు పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో రైతులకు వ్యవసాయ పరికరాలు అందిస్తామని రైతుల వద్ద కమిషన్లు తీసుకున్న చరిత్ర కాంగ్రెస్ నాయకులదని, ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు నిక్కచ్చిగా రైతులకు సబ్సిడీ యంత్ర పరికరాలు అందించామని అన్నారు.రాబోయే కాలంలో ప్రజలు మళ్లీ బి ఆర్ ఎస్ కే అధికారం కట్టబెడతారని చెప్పారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే జీవో నెంబర్ 346 పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకన్న, మాజీ జెడ్పీటిసి సభ్యులు జున్ను తుల రామ్ రెడ్డి మాజీ ఎంపీపీ వీరారెడ్డి, సర్పంచులు మల్లయ్య, అనుముల కుమారస్వామి, అమీనాబాద్ పిఎసిఎస్ చైర్మన్ మురారి రవి, మండల కో ఆప్షన్ గఫర్ నాయకులు మహేందర్ రెడ్డి విజేందర్ రెడ్డి కందకట్ల సాంబయ్య నరేందర్ పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ ఈవో కార్యాలయం ముందు బిజెపి నాయకుల ధర్నా...!

### భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా డిసెంబర్ 11:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయ వసతి గదులపై పెంచిన జీఎస్టీ వెంటనే తగ్గించాలని పట్టణ బిజెపి అధ్యక్షుడు, కౌన్సిలర్ సంతోష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ఈవో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ దేవాలయాన్ని ఆదాయ వనరుగా మాత్రమే చూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వసతి గదులపై జిఎస్టి తగ్గించాలని కోరారు. ఈవో కృష్ణ ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి హన్మండ్లు,బిల్లా కృష్ణ, నామాల శేఖర్, అన్నారం శ్రీనివాస్, మల్లేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుపై భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



వాయిస్ టుడే భద్రాచలం: సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి 100 కోట్ల రూపాయలు ఇస్తానని ఇవ్వకుండా మోసం చేయడం, ఆలయ సంస్కృతి, సాంప్రదాయాలను పాటించకుండా భద్రాచలం ప్రజల, రామ భక్తుల మనోభావాలు దెబ్బతీయడం, భద్రాచలం పట్టణ అభివృద్ధికి తక్షణమే కేటాయిస్తానన్న 1000 కోట్ల రూపాయల నిధులు ఇవ్వకుండా మోసం చేయడం, గిరిజన, దళిత ప్రజలకు ఇస్తానన్న మూడెకరాల భూమి, అనేక హామీలు అమలు చేయకుండా మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిపై, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మొట్టమొదటి జిల్లా భద్రాచలం జిల్లాను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారి పై భద్రాచలం పోలీస్ స్టేషన్ లో ఈరోజు ఉదయం 11:30 గంటలకు ఫిర్యాదు చేయడం జరుగుతుంది. కావున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తప్పనిసరిగా హాజరై మీరు కవరేజ్ చేయగలరని కోరుకుంటున్నాను.



## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట(వాయిస్ టుడే) నూతనంగా నర్సంపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన నాయకులు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని హన్మకొండలోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



## ప్రజా సమస్యలపై పోలీస్ యంత్రాంగం ఫిర్యాదుపై వెంటనే చర్య తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: మహబూబ్ నగర్/ శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పని చేస్తుందని, బాధితులకు అండగా ఉంటు ఫిర్యాదుల పై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు మరియు పిర్యాదు దారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకోవలసిందిగా వారికి సూచించారు.బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తూ చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 12 డిసెంబరు, 2023

# ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా భారతీయ భాషా దినోత్సవ వేడుకలు

నర్సంపేట( వాయిస్ టుడే): చెన్నారావు పేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతీయ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు చిదురాల మాధవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆకట్టుకున్నారు. వివిధ ప్రాంతాలలోని ప్రజల మధ్య భాషా సామరస్యం సృష్టించడానికి మరియు భారతీయ భాషలను నేర్చుకోవడానికి అనుకూలమైన వాతావరణాన్ని అభివృద్ధి చేయడానికి భారతదేశంలోని అన్ని విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం డిసెంబర్ 11 న 'భారతీయ భాషా దివస్'ని నిర్వహిస్తున్నాయని ఇన్చార్జి హెచ్ఎం మాధవి తెలిపారు. తెలుగు ఉపాధ్యాయురాలు వేముల మమత మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ సమయంలో దేశభక్తిని రగిలించేలా పాటలు రాసిన,ఆధునిక తమిళ కవిత్వానికి ఆద్యుడైన కవి సుబ్రమణ్య భారతి జయంతి సందర్భంగా కేంద్ర భాషా కమిటీ సూచన మేరకు డిసెంబర్ 11న 'భారతీయ భాషా దివస్' లేదా 'భారతీయ భాషా ఉత్సవ్' జరుపుకుంటామన్నారు.

బహుభాషావాదాన్ని బలోపేతం చేయడానికి, మరిన్ని భాషలు నేర్చుకునేలా ప్రజలను ప్రోత్సహించడానికి మరియు ప్రజలు భిన్నత్వంలో ఏకత్వాన్ని అనుభవించేలా చేయడానికి, భారతీయ భాషా దివస్‌ను పాటించి ,భారతీయ భాషా ఉత్సవ్‌గా జరుపుకుంటారని మమత తెలిపారు. ఈ



సందర్భంగా సుబ్రమణ్య భారతి గారిని గూర్చి తెలుగు ఉపాధ్యాయుడు కల్వచర్ల మోహన్ రావు విద్యార్థులకు వివరించారు.అచంచల దేశభక్తుడు, అలుపెరగని పోరాట యోధుడు, మహాకవి, విశిష్ట పాత్రికేయుడు,భాషాప్రాంత వర్ణ వర్గ భేదాలకు అతీతుడైన సమదర్శి, ఆధ్యాత్మిక చింతన, మానవతా వాదం కలగలసిన మహా మనీషి సుబ్రహ్మణ్య భారతి 1882 డిసెంబర్ 11న తమిళనాడులోని ఎట్టయాపురం (తూత్తుకుడి) గ్రామంలో చిన్నస్వామి అయ్యర్, లక్ష్మీ అమ్మాళ్‌లకు ఆయన జన్మించారన్నారు. పాత్రికేయ వృత్తిలో ఉండగానే రాజకీయ సంబంధాలు ఏర్పరచు కున్నారని, అనేకమంది దేశభక్తులు, ఆధ్యాత్మిక వేత్తలతో పరిచయాలు పెంపొందించుకొన్నారన్నారు. సోదరి నివేదిత ఉపదేశం సుబ్రహ్మణ్య భారతి వ్యక్తిత్వాన్ని బలంగా ప్రభావితం చేసిందన్నారు. మరణించేనాటికి సుబ్రహ్మణ్య భారతి వయసు 39 సంవత్సరాలు. అందులో పదేళ్లు అజ్ఞాతంలోనేగడిచాయని,చాలామంది కవులు మరణించిన తరువాత జీవించడం ఆరంభించారని,భారతి కూడా అందులో ఒకరన్నారు.సుబ్రహ్మణ్య భారతి జయంతిని 'భారతీయ భాష దివస్'గా పాటించడం సుబ్రహ్మణ్య భారతి కి మనమిచ్చే ఘన నివాళన్నారు.భారతీయ భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ , చిత్రలేఖనం, ఉపన్యాసం, వ్యాసరచన , గేయాలు,నృత్యాలు, మహనీయుల వేషధారణ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ హెచ్ఎం సిహెచ్ మాధవితో పాటు తెలుగు ఉపాధ్యాయులు వేముల మమత కల్వచర్ల మోహన్ రావు, ఉపాధ్యాయులు శశిధర్, పిన్నింటి బాలాజీ రావు, జి.సుందర్, కె. మాధవి, తలకోటి మురళి, పిఈటి రవీందర్,జూనియర్ అసిస్టెంట్ జాహేద్ తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడ.: శాసనసభ ఎన్నికల్లో MLA అభ్యర్థిగా బాన్సువాడ నియోజకవర్గం నుండి ఘనవిజయం సాధించిన శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేసిన బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. బాన్సువాడ పట్టణంలోని BRS పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పోచారం గారిని కలిసిన బాన్సువాడ పట్టణ మరియు మండలాల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోచారం గారిని శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పోచారం గారు చేసిన ప్రజా సేవ, బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి ఆయన ఘనవిజయానికి తోడ్పడిందని కొనియాడారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన అందరికి పోచారం గారు ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు నీలీ నందిని ఎంపిక

### అభినందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ముక్తల్ డిసెంబర్ 11 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ ఆనంపల్లి వీధికి చెందిన నీలి యాదగిరి అంజమ్మ కూతురు నీలి నందిని, ఈనెల 9, 10వ తేదీలలో మహబూబ్నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన రాష్ట్రస్థాయి 17 సంవత్సరాల లోపు ఫుట్బాల్ బాలికల విభాగంలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి 17 సంవత్సరాల లోపు స్కూల్ గేమ్స్ ఫుట్బాల్ క్రీడలకు ఎంపికైనట్లు తండ్రి నీలి యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.. నీలి నందినిని అభినందించారు. శాలువా కప్పి సత్కరించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా డివైస్ ఓ వెంకటేష్ శెట్టి, రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం, పీఈటీలు సి. అమ్రేష్, ఎన్ .రాఘవేందర్, ఎస్. రమేష్ కుమార్, బి. దామోదర్, కే. రాకేష్, షాబుద్దీన్, భీమిరెడ్డి, అంజనేయులు, జి. శివకుమార్, జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాకారులు అభినందించారు.



## మంత్రి పొన్నంకు అభినందనలు

ముస్తాబాద్ డిసెంబర్ 11.వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ ముద్దుబిడ్డ పొన్నం ప్రభాకర్ గౌడ్ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రిగా ఎంపిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీటి నర్సింలు. బీసీలకు ప్రభుత్వం నుండి అందే సంక్షేమ ఫలాలు సకాలంలో అందెందుకు తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు యాగండ్ల మల్లేష్,మాడుగుల కిషన్, మచ్చ కొండయ్య, వేముల వెంకట్ గౌడ్ ఉన్నారు.



## ఉచిత అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభించిన మాజీ MLA మహారెడ్డి భూపాల్ రెడ్డి

తడ్కల్, వాయిస్ టుడే: ఉచిత అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభించిన మాజీ MLA మహారెడ్డి భూపాల్ రెడ్డి పెద్ద శంకరంపేట మండలంలోని కమలాపూర్ గ్రామ సర్పంచ్ కుంట్ల రాములు వారి తండ్రి శివ మల్లయ్య జ్ఞాపకార్థం ఉచిత అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది అంబులెన్స్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మారెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం గ్రామ పట్టి నాయకులు మరియు కార్యకర్తలుతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ తన ప్రాంత ప్రజల కొరకు వారి తండ్రి పేరున ఉచిత అంబులెన్స్ సర్వీస్ ఏర్పాటు చేయడం చాల గొప్ప విషయంమని వారికి ఎలావేళలా భగవంతుని కృప కటాక్షాలు వుంటాయని అన్నారు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గెలుపొటములు సహజమాని అందరు ధ్యారంగా ఉండాలని మీ వెన్నంటే ఎల్లప్పుడూ నేనుంటానని అన్నారు.

## జిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలసిన అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాదు నగరం లోని కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ గారిని మర్యాదపూర్వకంగా కలసిన అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ కొద్దిసేపు అర్బన్ నియోజకవర్గం సమస్యల మీద చర్చించారు.









## విద్య వైద్య ఇంజనీరింగ్ అధికారులతో అసిర్షన్స్ ఇండికేటర్స్‌తో సమానంగా లక్ష్యం సాధించాలి

### జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే): విద్యా,వైద్య, మరియు ఇంజనీరింగ్ అధికారులతో ఆస్పిరేషన్ ఇండికేటర్స్ కు అనుకూలంగా లక్ష్యం సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు. సోమవారం ఐ డి ఓ సి మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో గల అన్ని ఆసుపత్రులందు గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిన లక్ష్యాన్ని సాధించాలని మెడికల్ అధికారులను కోరారు. విద్యాశాఖలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీఈఓ గారిని ఆదేశించారు. మిగిలిన జిల్లా అధికారులందరూ తమ తమ శాఖలలో గల పనులన్నీ నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, డి ఎం & హెచ్ ఓ డాక్టర్ శిరీష, సిపిఓ శ్రీనివాస రావు,ఈ ఇరిగేషన్ కాశయ్య, మార్కెటింగ్ డిఎం కలీం జిల్లా పంచాయతీ అధికారి పి. రమాకాంత్ రావు, డి ఈ ఓ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్‌ని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బాలకృష్ణ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది . పాములపర్తి గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలకృష్ణ మరియు క్రాంతి కుమార్ నర్సింలు మిగతా నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఎన్నికల కమిషన్‌కు సాక్ష్యాదారాలతో ఫిర్యాదు

చేవెళ్ల...డిసెంబర్11(వాయిస్ టుడే) చేవెళ్ల ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై అన్ని సాక్ష్యాధారాలతో రాష్ట్ర ఎన్నికల ముఖ్యధికారి వికాస్ రాజ్ ని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ కలిసి ఇటీవల ఎన్నికల్లో జరిగిన అక్రమాలను వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించిన వికాస్ రాజ్ తక్షణ విచారణకు ఆదేశించి, అందుకు బాధ్యులైన వారిని కూడా విచారి స్తానని హామీ ఇచ్చారు.



**జానకంపేట మహిళలు ఇండ్ల పట్టలు ఇవ్వాలని తాసిల్దార్ కి వినతి పత్రం**

వాయిస్ టుడే బోధన్ ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలో సోమవారం నిరుపేదలు 15 సంవత్సరాల నుంచి పూరి గుడిసెలు వేసుకుని ఉంటున్నారు వారికి పట్టాలు ఇవ్వాలని ఎడపల్లి తాసిల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐపి మండల కార్యదర్శి జంగం గంగాధర్ బాలు లక్ష్మి కొండల్ పోశవ్వ సాయిలు బేగం నరసవ్వ లక్ష్మి పాల్గొన్నారు.





## ఆరు గ్యారంటీ పథకాల్లో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రభుత్వం ఏర్పాటైన రెండో రోజే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని,ముఖ్యమంత్రి తొలి సంతకం ఆరు గ్యారంటీల పైననే చేశారని,అందరి సహకారంతో భువనగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళతామని భువనగిరి నియోజక వర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఆయన జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే తో కలిసి భువనగిరి బస్ స్టాండులో మహిళలకు, విద్యార్ధినులకు, ట్రాన్స్‌జెండర్లకు ఉచితంగా ఆర్.టి.సి. బస్సులలో ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు చేయూత పథకాన్ని ప్రారంభిస్తూ బ్రోచర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన ఆరు గ్యారెంటీల పథకాలలో రెండో రోజే మహాలక్ష్మి, చేయూత రెండు గ్యారెంటీల మంచి కార్యక్రమాలను అమలు చేసుకున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు మేలు చేసే పథకమని, ఇందులో 1672 రకాల వైద్య సేవలు అందుతాయని తెలిపారు. మహిళలు చాలా కష్టపడతారని, కుటుంబానికి వారు ఎంతో శ్రమ ధారపోస్తారని, వారికి ఈ పథకాలతో కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. వైద్య రంగంలో ఇంకా మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వైద్య రంగంపై పూర్తి స్థాయి ఆలోచనలు చేసి మండల పరిథిలో కూడా సేవలు అందించేలా చేస్తామని తెలిపారు. రెవిన్యూ సమస్యలపై, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం పూర్తి ఆలోచన చేస్తుందని, భువనగిరి పట్టణంలో క్రీడల కోసం స్టేడియం త్వరలో ఏర్పాటు అవుతుందని,అలాగే రోడ్లు,బ్రిడ్జిలు,మౌళిక వసతులు, సాగునీటి కాల్వలను మెరుగుపరుస్తామని, అందరం కలిసి భువనగిరిని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ... జిల్లాలో మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభించుకున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 5 లక్షల పరిమితిని 10 లక్షలకు పెంపుచేయడం జరిగిందని, ఆర్.టి.సి బస్సులలో మహిళలకు, విద్యార్ధినులకు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత ప్రయాణం కల్పించినందున అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు.



## కుదునూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వీరాపురం గ్రామమునకు మంచినీరు సౌకర్యం కొరకు దరఖాస్తు

భద్రాచలం 11 డిసెంబర్ 23 : ఈరోజు సోమవారం ఐ టీడీఏ సమావేశ మందిరంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవి ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ తో కలిసి గిరిజన దర్బార్ నిర్వహించారు. గిరిజన దర్బార్ లో యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన ఆర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు ఆదేశించారు. గిరిజన దర్బార్ లో పోడు భూముల సమస్యలు పట్టా భూములకు రైతుబంధు రుణాలు కొరకు వ్యక్తిగత సమస్యలు గిరిజన గురుకుల పాఠశాలలో సీట్ల కొరకు దరఖాస్తులు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవన భృతి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు దరఖాస్తులు చర్ల మండలం కుదునూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వీరాపురం గ్రామమునకు మంచినీరు సౌకర్యం కొరకు దరఖాస్తు సమర్పించారు. కరకగూడెం మండలం రాగల గ్రామమునకు కరెంటు సౌకర్యం కొరకు రేగళ్ల గ్రామవాసులు దరఖాస్తు సమర్పించారు.